www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -318 సోమవారం 23 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కార్యదర్శి దేవ్‌జీ!

**మరో అగ్రనేత మల్లా రాజిరెడ్డితో పాటు 20 మంది మావోయిస్టులు కూడా..**

**తెలంగాణ పోలీసుల ముందు సరెండర్ నేడో, రేపో ప్రకటించనున్న డీజీపీ**




2లో.



## నీటి హక్కులపై రాజీ లేదు

**దేవాదుల భూసేకరణకు రూ.600 కోట్లు**

**మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను గాలికొదలం**

**రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్ల అప్పుల భారం**

**చాలా గొప్పగా మేడారం నిర్వహణ : సీఎం రేవంత్‌రెడ్డి**

**వరంగల్ / ములుగు ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**
దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణకు రూ.600 కోట్లను కేటాయించనున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్దనున్న దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్‌వెల్‌ను సీఎం సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో...

## మూసీ బాధితులకు అండగా ఉంటాం..

**సీఎం రేవంత్ ప్రతి అడుగు వెనుక భూకబ్జాలే..**

**మూసీ శుద్ధి పేరుతో పేదల ఇళ్లు కూలుస్తారా?: హరీశ్**

**మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులతో బీఆర్ఎస్, బీజేపీ నేతల వేర్వేరు భేటీలు**




హైదరాబాద్, **ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,-** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేసే ప్రతి అడుగు వెనుక భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారమే ఉంటుందని మాజీ మంత్రి హరీశ్‌రావు దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చి బడా కాంట్రాక్టర్లకు భూములు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోతున్న గండిపేట

## లడ్డూ వ్యవహారంలో డైవర్షన్ పాలిటిక్స్ : భూమన

**లడ్డూ వివాదంలో ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపణ**

**ఏకసభ్య కమిటీ వేయడం సుప్రీంకోర్టును అవమానించడమేనన్న భూమన**

**తప్పుడు ప్రచారాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఈ కమిటీ అని విమర్శ**




తిరుపతి లడ్డూ వివాదంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని, దారి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతోందని వైసీపీ విమర్శించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలను, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అవకతవకలను ఎండగట్టడంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసింది. 2లో...

## ఐఎన్ఎస్ అరిదమన్...

### భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర అస్త్రం

**ఏప్రిల్-మే నాటికి భారత నావికాదళంలోకి చేరనున్న అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్**

**ఇప్పటికే ఉన్న అరిహంత్, అరిఘాత్ కంటే పెద్దది, ఎక్కువ క్షిపణులను మోసుకెళ్లగలదు**

**శత్రు రాడార్లకు చిక్కని అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీ, తక్కువ శబ్దం చేసే రియాక్టర్ దీని సొంతం**



2లో.

## రాంచందర్‌రావు అరెస్టు

**ఇంటి వద్దే ఆయన్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు..**

**ఈటల, ఏలేటి గృహ నిర్బంధం**

**కాంగ్రెస్, మజ్లిస్‌పై రాంచందర్‌రావు ఆగ్రహం**

**అసద్ చెప్పుచేతల్లో సర్కారు ఉందని విమర్శ**

హైదరాబాద్/**ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**
కామారెడ్డిలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ఘర్షణ వాతావరణం.. బాన్సువాడలో రెండు వర్గాల మధ్య హింసాత్మక ఘటనలు చెలరేగిన నేపథ్యంలో ఆదివారం చలో కామారెడ్డి, మిగతా 2లో...



## చంద్రబాబు, జగన్‌లు బీజేపీకి బానిసలు

**మోదీ చైనా రోబోను ప్రదర్శించినప్పుడు వీరి నోళ్లు పెగల్లేదని ఎద్దేవా**

**చంద్రబాబుది అధికారిక పొత్తు కాగా, జగన్‌ది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆరోపణ**

**రైతుల కోసం కాంగ్రెస్ నిరసన చేస్తుంటే ఉగ్రకోణం అంటారా అని ఫైర్**

**ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీఎం చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరూ ప్రధాని నరేంద్ర మోదీకి 2లో...



## ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

### గ్రామీణ కనెక్టివిటీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం

**5 లక్షల ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్**

**గత ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని చంద్రబాబు విమర్శ**

**టెక్నాలజీ ప్రయోగాలకు ఏపీని టెస్ట్ బెడ్‌గా మారుస్తామన్న ముఖ్యమంత్రి**

**అమరావతిఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**
రానున్న ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తీసుకెళ్లాలంటే డిజిటల్ కనెక్టివిటీ అత్యంత కీలకమని ఆయన అన్నారు. మిగతా 2లో...




## కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసింది

**యూత్ కాంగ్రెస్ షర్ట్ లెస్ నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ**

**ఏఐ సదస్సులో కాంగ్రెస్ నగ్న రాజకీయాలు చేసిందన్న ప్రధాని**

**కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసిందని విమర్శ**

**విదేశీ అతిథుల ముందు దేశం పరువు తీశారని ఫైర్**

**కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమి భాగస్వాములకు మోదీ ధన్యవాదాలు**

**ఢిల్లీ ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**
ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోనే అత్యంత పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ సైద్ధాంతికంగా దివాలా తీసిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని ఆదివారం మీరట్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో విమర్శించారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి మిగతా 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసింది

మొదటిపేజీ తరువాయి

అంశాలపై యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ ఘటనపై మోదీ స్పందిస్తూ, "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రజలు కష్టపడుతుంటే, దేశ ప్రగతిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సదస్సును భారత్ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ కాంగ్రెస్ ఈ ప్రపంచ వేదికను తమ నీచ, నగ్న రాజకీయాలకు వాడుకుంది" అని అన్నారు. "విదేశీ అతిథుల ముందు కాంగ్రెస్ నేతలు నగ్నంగా నిలబడ్డారు. అసలు మీ నగ్నత్వం దేశానికి ఇప్పటికే తెలుసు, మళ్లీ కొత్తగా బట్టలు విప్పాల్సిన అవసరం ఏముంది?" అని ప్రధాని ప్రశ్నించారు. సొంత దేశం పరువు తీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. తనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు తన సమాధి తవ్వాలని చూడటం, తన తల్లిని దూషించడం వంటివి చేస్తున్నారని, అయితే దేశ ప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమంలో ఇలా ప్రవర్తించడం హద్దులు మీరడమేనని అన్నారు. దేశం పరువు తీసిన వారిని విమర్శించాల్సింది పోయి, కాంగ్రెస్ అగ్రనేతలు ఆ నిరసనకారులను ప్రశంసించడం దురదృష్టకరమని మోదీ వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఘటనపై కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఏఐ సదస్సులో ఆ రెండు అవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయి : 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల ముగిసిన 'ఏఐ ఇంపాక్ట్' సదస్సుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. దీని ద్వారా కృత్రిమ మేధ రంగంలో భారతదేశ అద్భుతమైన సామర్థ్యాలను ప్రపంచానికి చూపించామని అన్నారు. ఆదివారం 131వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ దేశాలను ఆకర్షించిందని అన్నారు.
ఈ సదస్సులో ముఖ్యంగా మన రెండు ఆవిష్కరణలు ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయని తెలిపారు. జంతువుల చికిత్సకు వాటిని ట్రాక్ చేయడానికి 'ఏఐ'ని ఉపయోగించడం, భారత పురాతన గ్రంథాలు, జ్ఞానాన్ని సంరక్షించడానికి ఏఐను ఉపయోగించడం చూసి ప్రపంచ నేతలు ప్రశంసించారని అన్నారు. నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, స్టార్టప్ రంగాలకు చెందిన వారు ఈ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు.
కృత్రిమ మేధ, అంతరిక్ష పరిశోధన, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ సహా అభివృద్ధి చెందుతోన్న సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తూ భారత్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. మన యువత ఆవిష్కరణలతో దేశ కీర్తిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే శక్తిని కలిగి ఉందని అన్నారు. ఈ సదస్సు ద్వారా మన యువత ప్రతిభను ప్రపంచానికి చూపించగలిగామని అన్నారు.

**సైబర్ నేరాలపై హెచ్చరిక**

సైబర్ నేరాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.
కాగా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ అవయవదానానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులను ప్రధాని మోదీ ప్రశంసించారు. బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. వారి నిర్ణయం నలుగురికి జీవనదాతగా మారిందని పేర్కొన్నారు.

# నీటి హక్కులపై రాజీ లేదు

మొదటిపేజీ తరువాయి

భూసేకరణ జాప్యంతో ప్రాజెక్టులు ఆపడానికి వీలులేదన్నారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.
దేవాదుల ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి అన్ని అంచనాలను ప్రభుత్వం ముందుకు బడ్జెట్ సమావేశాలకు ముందే తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. మార్చిలో మంత్రివర్గ సమావేశంలో అన్ని అంచనాలకు ఆమోదం తెలుపనున్నట్టు స్పష్టం చేశారు. నెలలోపు దేవాదుల పంపుల మరమ్మతులను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. రామప్ప చెరువు నుంచి జంపన్నవాగుకు నీరందించే ప్రణాళికపై వెంటనే నివేదికను సమర్పించాలని అధికారులకు సూచించారు. రాబోయే రెండేండ్లలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడానికే ఇక్కడికి వచ్చినట్టు చెప్పారు.
బడ్జెట్ సమావేశాల అనంతరం గోదావరి జలాలపై ముఖాముఖి చర్చ పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు సీఎం తెలిపారు. ఈ వివాదాలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని, మా తప్పులు ఏంటో, మీ తప్పులు ఏంటో చర్చిద్దామని బీఆర్ఎస్ నేతలనుద్దేశించి అన్నారు. మీది పదేండ్ల అనుభవమని, మాది రెండేండ్ల అనుభవమని, ఎవరేం చేశారో పూర్తిస్థాయి చర్చ చేద్దామని చెప్పారు. ఆరోపణలు చేస్తే అతికేట్టు ఉండాలని, చవకబారు ఆరోపణలు, విమర్శలు చేయొద్దని కేసీఆర్, హరీశ్‌రావుకు సీఎం సూచించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన సూచనలను రాసుకున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నేతల ఆలోచనల్లో మార్పు రావాలన్నారు. ఇప్పటికీ మాకు ఓటు వేయకపోవడం ప్రజలదే తప్పు అనే భావనలో ఉండటం సరైంది కాదని హితవు పలికారు. మీ తప్పులను సమీక్షించుకోండని సలహానిచ్చారు. సహేతుకమైన విమర్శలు చేయాలన్నారు. ప్రజలు విజ్ఞులు, ప్రజలను తప్పుపట్టడం మానండని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. పిల్లి శాపనార్థాలు పెడితే ఉట్టిపడదన్నారు. కృష్ణా జలాలపై ఎన్నో అపోహలుండేవని, ఈ నేపథ్యంలోనే అసెంబ్లీలో పూర్తిస్థాయి చర్చ పెట్టడం జరిగిందన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు.. నీటిపారుదల శాఖ మంత్రులుగా ఉన్నప్పుడు ఏం జరిగింది.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్న ఈ రెండేండ్లలో ఏం జరిగిందనేది స్పష్టంగా చర్చ జరిగిందని చెప్పారు. వాళ్ల ప్రశ్నలకు సమాధానం కూడా చెప్పామన్నారు. మీరు తప్పు చేశారనే ప్రజలు గుర్తించి శిక్షించారని తెలిపారు. గోదావరి జలాలపై అబద్ధాలను ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి ఇతర ప్రాజెక్టులను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళ్లు, నిధులుండేవని, ఆ పదేండ్లలో ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని తెలిపారు. రాష్ట్రంలో రూ.8.11 లక్షల కోట్ల అప్పుల భారముందన్నారు. 2001లో దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6 వేల కోట్లు అని, అనంతరం అంచనాలు రూ.13,400 కోట్లకు, రూ.14,500 కోట్లకు పెరిగాయని, తాజాగా రూ.18,500 కోట్లకు అంచనాలు ఎగబాకాయని చెప్పారు. ఇకనైనా ఈ అంచనాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్నారు. ఈ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. గోదావరిపైనున్న తుమ్మిడిహట్టి నుంచి భద్రాచలం వరకు ఎన్ని ప్రాజెక్టులుంటే అన్ని ప్రాజెక్టుల పనులనూ సమీక్షించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఒక్క నీటిబొట్టును లిఫ్టు చేయకపోయినా దేశంలో గత రెండేండ్లలో వరిని అత్యధికంగా పండించడంలో, ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రమే నెంబర్ వన్‌గా ఉండేది కాదన్నారు.

# ఐఎన్ఎస్ అరిదమన్...

## భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర అస్త్రం

**ఢిల్లీ ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**

సముద్ర జలాల్లో భారత అణు నిరోధక సామర్థ్యం అనూహ్యంగా పెరగనుంది. దేశీయంగా నిర్మించిన మూడో అరిహంత్-శ్రేణి అణు బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి (ఎస్ఎస్‌బీఎన్) 'ఐఎన్ఎస్ అరిదమన్' (ఎస్4) ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో నావికాదళంలోకి ప్రవేశించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఇది సముద్ర పరీక్షల తుది దశలో ఉందని రక్షణ రంగ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామం భారత నావికాదళ శక్తిని, ముఖ్యంగా ప్రతీకార దాడి సామర్థ్యాన్ని శిఖర స్థాయికి చేర్చనుంది. విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ ప్రాజెక్టు కింద ఐఎన్ఎస్ అరిదమన్‌ను నిర్మించారు. 7,000 టన్నుల బరువున్న ఈ జలాంతర్గామి, ఇదివరకే సేవలు అందిస్తున్న ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ (6,000 టన్నులు) కంటే పెద్దది, శక్తిమంతమైనది. దీని బరువు పెరగడం వల్ల క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం కూడా గణనీయంగా పెరిగింది.
పాత నౌకల్లో కేవలం నాలుగు వర్టికల్ లాంచ్ సిస్టమ్ (వీఎల్ఎస్) ట్యూబ్‌లు ఉండగా, అరిదమన్‌లో వీటి సంఖ్యను ఎనిమిదికి పెంచారు. దీని ద్వారా ఒకేసారి 24 స్వల్ప శ్రేణి కె-15 సాగరిక (750 కి.మీ. పరిధి) క్షిపణులను లేదా 8 మధ్యంతర శ్రేణి కె-4 (3,500 కి.మీ. పరిధి) క్షిపణులను ప్రయోగించవచ్చు. భవిష్యత్తులో రానున్న 6,000 కి.మీ. పరిధి గల కె-5 క్షిపణులను కూడా మోసుకెళ్లేలా దీనిని రూపొందించారు.
అరిదమన్‌కు 83 మెగావాట్ల సామర్థ్యం గల కాంపాక్ట్ లైట్ వాటర్ రియాక్టర్ శక్తిని అందిస్తుంది. ఇది చాలా తక్కువ శబ్దం (లో అకౌస్టిక్ సిగ్నేచర్) చేస్తుంది. దీంతో పాటు అనెకోయిక్ టైల్స్, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'ఉషస్', 'పంచేంద్రియ' వంటి అత్యాధునిక సోనార్ వ్యవస్థల వల్ల సముద్ర గర్భంలో శత్రు రాడార్లకు, సోనార్లకు చిక్కకుండా అత్యంత రహస్యంగా కదలగలదు. ఉపరితలంపై గంటకు 12-15 నాట్ల వేగంతో, నీటి అడుగున 24 నాట్ల వేగంతో ఇది ప్రయాణిస్తుంది. అరిదమన్ చేరికతో, భారత వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) పరిధిలోకి మూడు అణు జలాంతర్గాములు వస్తాయి. దీనివల్ల 'నిరంతర సముద్ర పర్యవేక్షణ' (Continuous At`Sea Deterrence) సాధ్యమవుతుంది. అంటే, కనీసం ఒక అణు జలాంతర్గామి ఎల్లప్పుడూ సముద్రంలో పహారా కాస్తూ, శత్రువుల నుంచి ముప్పు ఎదురైతే వెంటనే ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉంటుంది. దీనిని విశాఖపట్నం సమీపంలోని అత్యంత భద్రత కలిగిన నావికా స్థావరం 'ప్రాజెక్ట్ వర్ష'లో మోహరించనున్నారు.
ఇది భారత అణు త్రివిధ దళాల (భూమి, గగనతలం, సముద్రం) సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది. ఇదే సమయంలో రష్యా నుంచి చక్ర-III అటాక్ సబ్‌మెరైన్, జర్మనీ సహకారంతో ప్రాజెక్ట్-75(I) కింద మరో ఆరు జలాంతర్గాముల నిర్మాణం వంటి ప్రాజెక్టులతో భారత నావికాదళం తన శక్తిని మరింత విస్తరించుకుంటోంది.

# ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

మొదటిపేజీ తరువాయి

భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీని బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదివారం సీఎం క్యాంపు కార్యాలయంలో కీలక సహకార ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. సీఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. డిజిటల్ భారత్ నిధి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య కుదిరిన ఈ ఒప్పందంపై డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు సంతకాలు చేశారు.

**భారత్ నెట్ ప్రాజెక్ట్‌తో డిజిటల్ విప్లవం**

రాష్ట్రంలో సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు ఫైబర్ కనెక్షన్లు అందించే లక్ష్యంతో 'అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్-ఏబీఎన్‌పీ'ని అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,432 కోట్లు కేటాయించడానికి అంగీకరించింది. ప్రాజెక్ట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్' (ఏపీబీఐఎల్) పేరుతో ప్రత్యేక యంత్రాంగాన్ని (ఎస్పీవీ) ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిధులు సమకూర్చి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా ఫేజ్-I కింద ఉన్న 1,692 పంచాయతీల్లో నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయడం, ఫేజ్-IIలోని 11,254 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పూర్తి చేయడం, కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్షన్లు ఇవ్వడం వంటి పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ సేవలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**గత ప్రభుత్వం ఫైబర్ నెట్‌ను నాశనం చేసింది: సీఎం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "2014-19 మధ్య కాలంలో విద్యుత్ స్తంభాల ద్వారా ఫైబర్ కేబుల్స్ వేసి 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇచ్చాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం దురుద్దేశంతో ఆ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసింది. దాని ఫలితంగా కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయింది. ఇప్పుడు మళ్లీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో డిజిటల్ కనెక్టివిటీని ప్రతి ఇంటికీ అందిస్తాం" అని ఆయన వివరించారు. తాను తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి టెక్నాలజీకి ప్రాధాన్యత ఇస్తున్నానని, టెలికాం రంగంలో సంస్కరణల కోసం నాటి ప్రధాని వాజ్‌పేయిని కోరిన విషయాన్ని గుర్తుచేశారు.

**టెక్నాలజీతో సుపరిపాలన, ఏపీకి ఉజ్వల భవిష్యత్తు**

"ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నాయకత్వంలో దేశంలో డిజిటల్ విప్లవం అద్భుతంగా సాగుతోంది. గ్లోబల్ నాలెడ్జ్‌ను గ్రామాలకు చేర్చాలంటే బ్యాండ్ విడ్త్ పెరగాలి. దానికి కేంద్రం సహకరిస్తుండటం శుభపరిణామం" అని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీతో పాలనను సులభతరం చేస్తున్నామని, వాట్సాప్ ద్వారా 900కు పైగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులకు భద్రత కల్పిస్తున్నామని, సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తేబోతున్నామని చెప్పారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ఉద్యోగాలు పోతాయనే భయం వద్దు. ఏఐ ద్వారా కొత్త ఉద్యోగాలు సృష్టించేలా యువతలో నైపుణ్యాలు పెంచుతున్నాం. వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ ఎక్స్‌పర్ట్ అనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి కన్సార్షియంతో దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్‌ను రాష్ట్రానికి తెస్తున్నాం. రానున్న రెండేళ్లలో అమరావతి నుంచే క్వాంటం కంప్యూటర్లు ఉత్పత్తి చేయాలనేది మా ఆలోచన. టెక్నాలజీ, టెలికాం రంగంలో ఎలాంటి ప్రయోగాలు చేయాలన్నా ఆంధ్రప్రదేశ్ ఒక టెస్ట్ బెడ్‌గా సిద్ధంగా ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# లొంగిపోయిన మావోయిస్టు దేవ్‌జీ!

**ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**

సీపీఐ(మావోయిస్టు) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు మరో కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డిలు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయారు. వీరితో పాటు మరో 20 మంది మావోయిస్టులు కూడా సరెండరయ్యారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 17 మంది మావోయిస్టులు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారనీ, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని డీజీపీ ఇటీవల చేసిన ప్రకటన ప్రభావమో, మరోవైపు ఎస్ఐబీకి చెందిన స్పెషల్ ఆపరేషన్ టీం రాష్ట్ర సరిహద్దుల్లో విశ్వసనీయమైన సమాచారం మేరకు జరిపిన ప్రత్యేక ఆపరేషన్ కారణంగా దేవ్‌జీ, రాజిరెడ్డి బృందం లొంగుబాటులో నడిచినట్టు తెలుస్తోంది.

**నంబాల మరణం తర్వాత దేవ్‌జీకి పగ్గాలు**

కేంద్ర ప్రభుత్వం గత కొన్ని నెలలుగా మావోయిస్టు విముక్త భారత్ నినాదంతో ఆపరేషన్ కగార్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ ద్వారా తొమ్మిది మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో పాటు కీలకమైన దండకారణ్యంలో వేలాది మంది సాయుధ బలగాలతో చేపట్టిన ఆపరేషన్ కారణంగా వందల మంది మావోయిస్టులు మరణించడం, దాదాపు అదే సంఖ్యలో లొంగిపోవడం, అరెస్ట్ కావడం జరిగింది. ముఖ్యంగా కొన్ని నెలల క్రితం కర్రెగుట్టలో జరిగిన భారీ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు కీలకమైన నాయకశ్రేణిలోని మావోయిస్టులు మరణించారు. కేశవరావు మరణం తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల సమీపంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన తిప్పిరి తిరుపతి మావోయిస్టు పార్టీ పగ్గాలను చేపట్టినట్టు ప్రకటించారు.

**ఆపరేషన్ కగార్ తీవ్రత.. పాతబడ్డ ఆయుధాలు..**

ఒకపక్క ఆపరేషన్ కగార్ తీవ్రత పెరగడం, మరోపక్క మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో ముందుకు సాగడం, ఇంకోపక్క దట్టమైన అటవీ ప్రాంతాలను సైతం జల్లెడ పడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్లు, మావోయిస్టులకు సంబంధించి అందిస్తున్న సమాచారంతో సాయుధ బలగాలు కూంబింగ్ ఆపరేషన్‌ను ఉధృతం చేయడంతో మావోయిస్టులకు క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయి. పోలీసుల వద్ద ఉన్న ఆధునిక ఆయుధాల ముందు తమ వద్ద ఉన్న పాతబడిన ఆయుధాలతో ఎదుర్కోని పరిస్థితులతో వందలాది మంది మావోయిస్టులు నేలకొరిగారు. అదే సమయంలో ఈ మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తామని కేంద్ర హౌం శాఖ మంత్రి అమిత్‌షా డెడ్‌లైన్‌ను పునరుద్ఘాటిస్తూ వస్తున్న విషయం విదితమే.

## లడ్డూ వ్యవహారంలో డైవర్షన్ పాలిటిక్స్ : భూమన

మొదటిపేజీ తరువాయి

ఆదివారం నాడు వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. లడ్డూ అంశంపై ఏకసభ్య కమిటీని నియమించడం సుప్రీంకోర్టును అవమానించడమేనని అన్నారు. "లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతు కొవ్వు లేదని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే సీబీఐ సిట్ బృందం స్పష్టంగా నివేదిక ఇచ్చింది. ఇప్పుడు ఆ నివేదికను ప్రశ్నించేలా కమిటీ వేయడం సర్వోన్నత న్యాయస్థానం గౌరవాన్ని సవాలు చేయడమే" అని ఆయన పేర్కొన్నారు. లడ్డూపై చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా చేసిన తప్పుడు ప్రచారాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఈ కమిటీని ఏర్పాటు చేశారని భూమన ఆరోపించారు. సిట్ నివేదికతో వారి వాదనలు తప్పని తేలడంతో, ముఖం చాటేసేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కమిటీ చట్టపరంగా నిలబడదని ఆయన అభిప్రాయపడ్డారు.
"ఈ కుంభకోణానికి మూలమైన హెరిటేజ్, ఇందాపూర్, భోలే బాబా డెయిరీల మధ్య ఉన్న సంబంధాలను మేం బయటపెడుతూనే ఉంటాం" అని కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు, పరకామణి చోరీ కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, రాజకీయ ప్రత్యర్థులను ఇరికించేందుకు టీటీడీ ప్రయత్నిస్తోందని, ఇది కూడా ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలకు భయపడబోమని, న్యాయపోరాటం చేస్తామని భూమన తేల్చి చెప్పారు.

# చంద్రబాబు, జగన్‌లు బీజేపీకి బానిసలు

మొదటిపేజీ తరువాయి

ప్రచారకర్తలుగా, బీజేపీ ఎదుట బానిసలుగా మారారని, స్వప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే తోలుబొమ్మలని ఆమె తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబుది బీజేపీతో అధికారిక పొత్తు అయితే, జగన్‌ది అక్రమ పొత్తు అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అని, వీరంతా మోదీ కోసం పనిచేస్తున్నారని షర్మిల ఆరోపించారు.
ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ... "ఏఐ సదస్సు వేదికగా ప్రధాని మోదీ ఒక చైనా రోబో బొమ్మను ప్రదర్శించి 70 దేశాల ముందు దేశ ప్రతిష్ఠను దిగజార్చారు. భారతీయ ప్రతిభను తొక్కిపెట్టి చైనా ఉత్పత్తులను చూపించి దేశానికి అవమానం తలపెట్టినప్పుడు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడి నోళ్లు ఎందుకు పెగల్లేదు? అప్పుడు వారికి సిగ్గుగా అనిపించలేదా? కాంగ్రెస్ నిరసనలు తెలిపినప్పుడు మాత్రం వారి నోర్లు పెగిలాయి" అని వ్యాఖ్యానించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, బాధ్యత గురించి బాబు, ఐక్యత గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దేశం కోసం పోరాడుతుంటే మద్దతివ్వాల్సింది పోయి, అధికార పక్షానికి వంత పాడటం సిగ్గుచేటన్నారు. "ట్రంప్ పర్యటన సందర్భంగా అమెరికా ప్రయోజనాల కోసం సున్నా సుంకాలకు ఒప్పుకొని భారత రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టారు. ఇది రైతాంగానికి మరణశాసనం లాంటి బ్లాక్ డీల్ అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరమని చెబుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ వాస్తవాన్ని చంద్రబాబు, జగన్ అర్థం చేసుకోకపోవడం వారి అవివేకం" అని షర్మిల పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతుండటం చూసి ఓర్వలేకే బీజేపీ తమ నిరసనకు ఉగ్రవాద కోణాన్ని అంటగడుతోందని, ఇది కేంద్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. మోదీ కాషాయ కామెర్లు సోకిన వారు ఇలా కాకుండా ఎలా మాట్లాడతారని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# రాంచందర్‌రావు అరెస్టు

మొదటిపేజీ తరువాయి

బాన్సువాడకు బీజేపీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు యత్నించిన పలువురు పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మరి కొందరిని గృహ నిర్బంధం చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డితో పాటు బాన్సువాడలో పలు కుటుంబాలను పరామర్శించేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును తార్నాకలోని నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి బొల్లారం ఠాణాకు తరలించారు. దీంతో ఆయన్ను విడుదల చేయాలని బీజేపీ కార్యకర్తలు పోలీసు స్టేషన్ ముందు ధర్నా చేశారు. మరోవైపు, కామారెడ్డికి బయలుదేరిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్యలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్ పోలీసుల కన్నుగప్పి కామారెడ్డికి రావడంతో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. బాన్సువాడ వెళుతున్న మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీ బీబీ పాటిల్‌ను మార్గమధ్యలోనే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బొల్లారం పోలీసు స్టేషన్‌లో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ చెప్పుచేతల్లో సర్కారు కొనసాగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం చేతిలో బందీగా మారిందని విమర్శించారు. పోలీసులు తనను అక్రమంగా అరెస్టు చేయడం, ముందస్తుగా గృహ నిర్బంధం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బాన్సువాడలో హిందువుల ఇళ్లపై జరిగిన రాళ్ల దాడి అత్యంత అమానుషమని అన్నారు. బాన్సువాడలో ఒక్క ఎంఐఎం కార్యకర్తను కూడా అరెస్టు చేయని పోలీసులు80మంది బీజేపీ, హిందూ సంఘాల కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. హిందూ సంఘాలపై, తమ పార్టీ కార్యకర్తలపై నమోదు చేసిన తప్పుడు కేసులను సహించబోమని తేల్చిచెప్పారు. తాను బాన్సువాడ వెళ్లి తీరతానని, బాధితులను పరామర్శిస్తానని చెప్పారు.

## మూసీ బాధితులకు అండగా ఉంటాం..

మొదటిపేజీ తరువాయి

మండలం హైదర్షాకోట్, బండ్లగూడ బాధితులను ఆదివారం కలిసి మాట్లాడారు. ఆయనతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ కార్తీక్‌రెడ్డి ఉన్నారు. మధుపార్క్ రిడ్జ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో హరీశ్ మాట్లాడుతూ.. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. వారి పక్షాన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. ఆనాడు కేసీఆర్ మంచి నీళ్లు ఇచ్చి బతుకులను నిలబెడితే, రేవంత్ బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధుపార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము మూసీ శుద్ధికి వ్యతిరేకం కాదని.. ప్రజల కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే మాట్లాడుతున్నామని చెప్పారు. 'చదువుకునే పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రైతులకు రైతు బంధు అడిగితే డబ్బుల్లేవని సీఎం అనడం విడ్డూరంగా ఉంది. పైసలు లేకపోతే మెస్సీతో ఫుట్‌బాల్ మ్యాచ్, మిస్ వరల్డ్ పోటీలకు వందల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి..? బడా కాంట్రాక్టర్లకు రూ.20 వేల కోట్లు బిల్లులు ఇచ్చారు. ఇప్పుడు ఎవరి జేబులు నింపడానికి మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారు?' అని నిలదీశారు. మూసీ బాధితులను బీజేపీ నేతలు కూడా పరామర్శించారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 23 ఫిబ్రవరి 2026

# షాద్ నగర్ బిజెపిలో భిన్న స్వరాలు..!

ముని్సపల్ ఎన్నికల్లో ఓడి వాడిన కమలం..

ప్రగల్భాలకే పరిమితమైన పెద్ద నాయకులు..?

స్టార్ క్యాంపెయిన్ తో తిప్పలు పడ్డా..

స్థానిక నాయకత్వ లోపమా..?

అభిమన్యుల్లా పోరాడిన అభ్యర్థులు..

అర్జునుడిలా బయటపడిన ప్యాట అశోక్..

అభిమన్యుడిలా ఓడిన వకుళా వంశీకృష్ణ మాత

అవకాశం ఉన్నా ఓడిన మరో ముగ్గురు అభ్యర్థులు..

కాంగ్రెస్ కు.. బీఆర్ఎస్ కు పడదంటే

ఒకే - బిజెపిలో వాళ్లకే పడదు..

కట్టర్ హిందూ యువ నాయకులకు

"ఆ రెండు వార్డులపై" ఎందుకింత "బంధు ప్రీతి"..!?

ముని్సపల్ ఎన్నికల్లో బిజెపికి శృంగ భంగం..

## లెక్క తప్పిన బలం.. రెక్కలూడిన కమలం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కాంగ్రెస్.. బీఆర్ఎస్.. బిజెపి..మూడు ప్రధాన పార్టీలు.. సాధారణంగా ఎక్కడైనా ఆయా పార్టీల నాయకులకు ఒకరంటే ఒకరికి పడదు.. కానీ షాద్ నగర్ పార్టీల రూటే వేరు..ఇక్కడ కాంగ్రెస్.. బీఆర్ఎస్ ల నాయకులకు ఒకరంటే ఒకరికి పడదు..కానీ భారతీయ జనతా పార్టీ సంగతి వేరు.. ఇక్కడ నాయకుల్లో వాళ్లల్లో వాళ్లకే పడదు..ఇది మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా స్పష్టంగా కనిపించింది..దాని పర్యవసానం గెలవాల్సిన నాలుగు స్థానాల్లో మూడు చోట్ల పద్మవ్యూహంలో చికి అభిమన్యుల్లా పోరాడి అభ్యర్థులు ఓడిపోగా..ఒక్క అభ్యర్థి మాత్రం అర్జునుడిలా పద్మవ్యూహాన్ని దాటి బయటపడ్డాడు.. కేవలం బిజెపి స్థానిక పెద్ద నాయకుల నిర్లక్ష్యం,ప్రణాళిక వైఖరి లేకపోవడం కారణంగానే ఇక్కడ గెలిచే అవకాశాలు ఉన్నచోట కూడా ఓడిపోయామని అభ్యర్థులతో పాటు,క్రింది స్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమే చెప్పి షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఎన్నికల అనంతరం పార్టీ పెద్దలను తిట్టిపోసి మరి రాజీనామా చేశాడు.ఢిల్లీలో రాజ్యమేలుతున్న భారతీయ జనతా పార్టీ పరిస్థితి స్థానికంగా ఒక్కసారి పరిశీలించినట్లయితే..

### కమలమా.. కలహమా..

అన్ని వార్డుల్లోనూ పోటీ చేస్తాం..ఒక్క స్థానాన్ని కూడా వదిలిపెట్టం.. ఈసారి మున్సిపల్ చైర్మన్ పీఠం మాదే..షాద్ నగర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేస్తామని ఎన్నికలకు ముందు బిజెపి నాయకులు పలికిన ప్రగల్భాలు ఇవి.కానీ ఇక్కడి నేతల్లో ఒకరంటే ఒకరికి పడకపోవడం.. ప్రచారం విషయంలో గాని, ప్రణాళికల విషయంలో గాని కలిసి అడుగులు ముందుకు వేయకపోవడం, ఆర్భాటం తప్ప గ్రౌండ్లో వ్యూహరచన లేకపోవడం వంటి పలు కారణాలవల్ల కమలం పార్టీ కాస్త కలహాల పార్టీగా మిగిలిపోయి పోటీలో కూడా ఆశ్చర్యానికి గురయ్యే విధంగా "కేవలం 19 స్థానాలకు" మాత్రమే పరిమితమైంది. ఇందులో నాలుగు స్థానాల్లో మాత్రమే గట్టి పోటీ ఇవ్వగలిగింది. ఒక్క స్థానంతో సరిపెట్టుకుంది. కేవలం 9 వ వార్డులో ప్యాట అశోక్ మినహా ఎవరు గెలవలేదు. ఒక మూడు వార్డుల్లో 24,21, 10 వార్డుల్లో గట్టి పోటీ ఇచ్చినప్పటికీ చివరికి ఓటమి తప్పలేదు.పార్టీలో త్రిమూర్తులుగా చెప్పుకునే పెద్ద నాయకులు ముగ్గురు కష్టపడి ఉంటే ఈ మూడు స్థానాలు కూడా గెలిచి ఉండే వాళ్ళమని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీడియా ముందు కూడా ఇదివరకే చెప్పారు.

### అభ్యర్థుల గరం ఆగ్రహం..

అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా, పార్లమెంట్ ఎన్నికలు వచ్చినా.. ముందుండి పార్టీని నడిపిస్తాం..ఇక్కడి నుంచి మెజారిటీ అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తాం..కానీ మున్సిపల్ ఎన్నికలు వచ్చేవరకు తమకు స్థానిక నాయకులు పూర్తిగా అన్యాయం చేశారని,గెలిచే అవకాశాలు ఉన్న స్థానాలను కూడా కోల్పోవాల్సి వచ్చిందని విమర్శలు చేశారు. 24వ వార్డులో బిజెపి అభ్యర్థి వకుళాదేవి తరపున ఆమె కుమారుడు, బిజెపి యువ నాయకుడు వంశీకృష్ణ చాలా కష్టపడ్డారు.కానీ గెలుపు ముంగిటి దాకా వచ్చి ఓడిపోయారు. కేవలం 42 ఓట్ల తేడాతో అతడు ఓడిపోవడం గమనార్హం.ఇక్కడ పార్టీ ఫండ్ ఇంకా ఇతర నాయకుడు సహకారం వస్తువు రూపేణా ఉన్నప్పటికీ అదే నాయకుల సహకారం ప్రచారంలో ఉండి ఉంటే తాను గెలిచేవాడినని ఆవేదనగా మాట్లాడాడు.ఇక సాక్షాత్తు పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ కూడా ఎన్నికల్లో ఓటమిపాలయ్యాడు.అగ్ర నాయకులు సహకరించకపోవడం ఇందుకు కారణమని అతను బహిరంగంగానే బూతులతో సోషల్ మీడియాలో ఆడియోలతో విరుచుకుపడ్డాడు. 21వ వార్డులో క్యామ మహేష్ సతీమణి పరిస్థితి కూడా అదే. ఈ వార్డులో కూడా కొంచెం కష్టపడి ప్రణాళిక చేపట్టి ఉంటే 21 వ వార్డు కూడా బిజెపి సొంతం అయ్యేదని స్థానికులు,పార్టీ వర్గాలు అంటున్నాయి.

### ఎందుకీ నిర్లక్ష్యం గురూ..?

బిజెపిలో అగ్ర నాయకులకు కొదవలేదు.గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అందె బాబయ్య, స్వతంత్రంగా రంగంలోకి దిగి 32 వేలకు పైగా ఓట్లు సాధించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మొదటినుంచి పార్టీకి అన్నీ తానే వెలుగుతున్న శ్రీవర్ధన్ రెడ్డి లాంటి నాయకులు ఈ పార్టీలో ఉన్నారు. ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ నాయకురాలు రేఖా రాణి, పాలమూరు ఎంపీ డీకే అరుణ లాంటి అగ్ర నాయకులను పిలిచి స్టార్ క్యాంపెయిన్ ద్వారా హడావిడి చేశారు. ఇది కూడా రూట్ మ్యాప్ సరిగ్గా నిర్దేశించకపోవడంతో ఉన్న వనరులను కూడా వాడుకోలేని పరిస్థితి అని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.మిగతా పార్టీల కన్నా మున్సిపల్ ఎన్నికలపై తాము వేగంగా స్పందిస్తున్నట్లు కనిపించారు.కానీ అదంతా ఆదిలో ఆర్భాటమేనని అర్థమయిపోయింది.ఎన్నికలు వచ్చేసరికి 19 సీట్లకు పరిమితం అవ్వడమే కాకుండా, నాయకులు వార్డులకు పలు దఫాలు వెళ్లడం గాని,తమ అభ్యర్థుల తరపున పోటా పోటీ ప్రచారం చేయడం గానీ పెద్దగా చేయలేదు.కొన్ని చోట్ల చేసిన ఏదో నామ్కే వాస్తేగా ముగించారు. జాతీయ స్థాయిలో ప్రభుత్వాన్ని నడుపుతున్న భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ స్థాయికి వచ్చేసరికి ఎందుకు ఇంత వెనుకబడిందో ఇప్పటికీ ఎవరికీ అర్థం కాని పరిస్థితి.గత సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఇదే రీతిలో పూర్తిస్థాయిలో అభ్యర్థులను నిలబెట్టకుండా అతి తక్కువ సీట్లకు పరిమితమైంది. ఇప్పుడు కేవలం ఒక్క సీటుతో సరిపెట్టుకొని మౌనం వహించింది. ఎందుకిలా..

### నాయకత్వలోపమేనా..?

బిజెపికి అగ్ర నాయకుల సంఖ్య బలంగానే ఉన్నా ప్రధానంగా ఆ పార్టీని ఇబ్బందులకు గురిచేస్తుంది నాయకత్వలోకమే. మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సరైన ప్రణాళిక లేకుండా, ప్రచారం లేకుండా నాయకత్వ లోపాన్ని తనకు తానే చూపించుకుంది. మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుచేసి దీనికి చైర్మన్ గా మణికొండ రంగయ్య గౌడ్ ను ఏర్పాటు చేశారు. ఆయన ఎన్నికల్లో ఎక్కడా కనిపించలేదు, వినిపించలేదు. కమిటీలో బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి తదితరులకు స్థానం దక్కినప్పటికీ ఇందులో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి మొదట ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.ఆ తరువాత జరిగిన తప్పు తెలుసుకొని మళ్లీ ఆయన పేరు పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ రాశారు. నాయకులు, కార్యకర్తలు తాము వెళ్తున్న మార్గం సరైనది కాదని చెబుతున్న ఎన్నికలను సీరియస్ గా తీసుకోలేదు. దీనివల్ల అభ్యర్థులకు వచ్చిన నష్టం ఏమీ లేదు.గత ఎన్నికల్లో వచ్చిన సానుభూతితో ప్యాట అశోక్ ఈ ఎన్నికల్లో విజయం సాధించాడు ఇందులో కొత్తేమీ లేదు..ఆ స్థానాన్ని తన ప్రతిభతో గెలిచాడు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టడం కూడా అతని గెలుపుకు ఒక కారణం. అలాగే అతని వ్యక్తిగత ప్రతిష్ట వార్డులో అతనికి విజయాన్ని అందించింది. అంతేతప్ప ఇక్కడ బిజెపి చేసింది ఏమీ లేదు. మిగతా అభ్యర్థులు గెలవకపోయినా సానుభూతి పొందారు.అది వచ్చే ఎన్నికలకు ఉపయోగపడవచ్చు..కానీ వీరిని ప్రోత్సహించాల్సిన నాయకులు ఏం చేస్తున్నట్లు..? జాతీయ పార్టీకి ఆధిపత్యం వహిస్తూ ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నట్లు.. ఇప్పటికీ ఇది అర్థం కాని ప్రశ్న అని సాక్షాత్తు బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజీనామా చేసిన హరి భూషణ్ మీడియా ముఖంగా ప్రశ్నించాడు.ఈ సందిగ్ధావస్థ వల్ల ఎన్నికల్లో మూడు విడతల తర్వాత ఒక్క స్థానాన్ని సాధించిన బిజెపి అది కూడా సాధించామని ఇప్పటి దాకా గర్వంగా చెప్పుకోలేక పోతుంది.దీనికి కారణం ఎన్నికల్లో ఏమి చేయకపోవడమే. పార్టీని వీడి వెళ్లిపోయిన ఆకుల ప్రదీప్ ఎపిసోడ్ కూడా ఇక్కడ మాట్లాడుకోవాల్సిందే. పార్టీలో ప్రోత్సాహం లేకపోవడం వల్లనే అతను పార్టీని స్వతంత్రంగా పోటీ చేశాడు. అతని పార్టీలోకి పిలుచుకోవాల్సింది పోయి అతను తమ పార్టీ సభ్యుడే కాదంటూ తప్పుడు ప్రచారం చేశసి తగిన మూల్యం చెల్లించుకున్నాడు. కానీ ప్రదీప్పరిలో రెండవ స్థానంలో నిలిచి తన సత్తా చాటాడు. ఒకవేళ పార్టీ మద్దతు ఉండి ఉంటే ఇంకో స్థానం బిజెపి ఖాతాలో చేరేదేమో..ఇక్కడ కూడా స్థానిక నాయకుల నిర్లక్ష్యమే కనిపిస్తుంది. ఈ వార్డులో బిజెపి అభ్యర్థి శ్రీహరి గౌడ్ ను నిలపగా అతనికి కేవలం
ఓ పది ఓటు పట్టుమని వచ్చాయి.ఇది అవమాన భారంగా మిగిలింది. అదేవిధంగా 15వ వార్డులో మరో మహిళా అభ్యర్థి రాజేశ్వరికి 14 ఓట్లు వచ్చాయి. కోవార్డులో గెలుపుకు దగ్గరగా ఉన్న అభ్యర్థి మహాప్రభు కొంచెం ఆదుకోండి అంటూ కన్నీరు పెట్టిన పట్టించుకోలేదు అక్కడ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. బిజెపిలో త్రిమూర్తులుగా చెప్పుకునే అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి లాంటి వారి పాచికలు ఏమయ్యాయి. అసెంబ్లీ ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసిన అనుభవం కనీసం కౌన్సిలర్ పోటీల్లో కూడా పనికి రావడం లేదా..? అసెంబ్లీలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పార్టీని వీడి 30000 పైగా ఓటను సాధించిన ఘనత ఉంది. ఆ తర్వాత డీకే అరుణ పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల జైత్రయాత్ర చేశారు.అత్యధిక ఓట్లు సాధించి ఈ నియోజకవర్గంలో శభాష్ అనిపించుకున్నారు. కేవలం గెలవడానికి ప్రణాళిక పట్టుదల తోడైంది.

### ఎందుకీ ఈ ఓటమి..

మున్సిపల్ ఎన్నికలకు ముందే వార్డుల వారీగా అభ్యర్థులను వెతికి టికెట్లు ఇచ్చి ప్రోత్సహించాల్సిన నాయకులు అసలు పట్టింపు లేనట్టుగా వ్యవహరించారు. రాజ్ సర్కార్ లాంటి కొందరు ఆసక్తి గల యువకులు టికెట్ అడిగినప్పటికీ తిరస్కరించి అందెబాబయ్య లాంటి నాయకులు తమ దగ్గర ఫంక్షన్ హాల్లో పనిచేసే వ్యక్తికి టికెట్లు ఇచ్చారనే విమర్శలు కూడా లేకపోలేదు.దీనితో వీళు ౣ టికెట్లు ఇచ్చారా..లేక ఏమైనా చేశారా.? అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఇలాంటి వాటికి స్వస్థి చెప్పి తమలో తాము గొడవ పడకుండా ఒక వేదిక మీదకు వచ్చి పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపే బాధ్యత తీసుకుంటేనే కాంగ్రెస్,బీఆర్ఎస్ లకు పోటీగా బిజెపి ఇక్కడ ఎదిగే అవకాశం ఉంటుంది. బిజెపిని అభిమానించే ఓటర్లు చాలామంది ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో స్పష్టమవుతుంది. కానీ అసెంబ్లీ, సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఈ ఓటు బ్యాంకు మాయమవుతుంది.దీనికి కారణం కేవలం స్థానిక నాయకులు పార్టీని నడిపించడంలో విఫలం కావడమే. ఇక పట్టణంలోని రెండవ వార్డులో బిజెపి కరుడుగట్టిన హిందూ వాహిని నాయకుడు చెట్ల వెంకటేష్ తన బంధు ప్రీతితో అక్కడ టికెట్ తీసుకోకుండా నిశ్శబ్దమైపోయాడు.అక్కడ గెలిచే ప్రయత్నం చేసి ఉంటే బిజెపి లాభపడేది. కానీ చెట్ల వెంకటేష్ అస్త్ర సన్యాసం చేశాడనీ బిజెపి అభిమానులు అంటున్నారు. అదేవిధంగా 8వ వార్డులో కట్టర్ హిందువుగా పేరు తెచ్చుకున్న మల్చాలము మురళి నామినేషన్ వేశాక తర్వాత విత్ డ్రా చేసుకున్నారు.ఇదే వార్డులో తన సోదరుడు మల్చులం బిక్షపతి టిఆర్ఎస్ పార్టీ నుండి కీలక అభ్యర్థిగా ఉన్నాడు.బిక్షపతి కోసం మురళి త్యాగం చేసినట్లు బిజెపి పార్టీలో తీవ్రతమైన చర్చ జరుగుతుంది. బాగా పట్టున్న ప్రాంతాల్లో బంధుప్రీతితో మరో రెండు సీట్లు అతలాకుతలమయ్యాయని బీజేపీ తోటి హిందూ కట్టర్స్ అంటున్నారు. ఇకనైనా పార్టీని పటిష్టంగా తయారు చేయగలిగితేనే బీజేపీకి భవిష్యత్తు ఉంటుంది. లేకపోతే అలిగి రాజీనామా చేసిన నాయకుల్లా పార్టీని వీడే వారి సంఖ్య పెరిగితే పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది.. మున్సిపల్ ఎన్నికల్లో ఒక సీటు గెలిచామన్న ఆనందం కన్నా ఆందోళన ఎక్కువ కనిపిస్తుంది. ముఖ్యంగా ఇతర పార్టీ నాయకుడు ఒకరు కొంతమంది బిజెపి నాయకులకు ఫండింగ్ చేశారనే ఆరోపణలు కూడా వెలువత్తాయి అది లోగుట్టు పెరుమాళ్ళ కెరుక. బిజెపీ..మేలుకో.. ఇకనైనా తేరుకో.. లేదంటే కమలం రెక్కలు ఎవరో తెంచాల్సిన పనిలేదు మీకు మీరే వాడి పోవాల్సిందే. కమలాన్ని వికసింప చేస్తారో లేదా మీరే చేతులతో కోసి తీసుకెళ్తారు మీ ఇష్టం అంటున్నారు. రాజకీయ మేధావులు..!

# దిల్ సుఖ్ నగర్‌లో ఘనంగా

## వైశ్యరాజు జ్యూయలరీ షోరూం ప్రారంభోత్సవం




**ప్రజావినికిడి,(దిల్ సుఖ్ నగర్):**
దిల్ కుష్ ఆభరణాలు, ఆహ్లాదకర ఆఫర్లతో దిల్ సుఖ్ నగర్,హైదరాబాద్ మెయిన్ రోడ్డులో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్ ఆదివారం రోజు ఘనంగా ప్రారంభమైంది.ఈ శుభకార్యాన్ని ప్రముఖ సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మొదటి కొనుగోలును గౌరవనీయులు జామి భోజరాజు చేసి శుభారంభాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు.
సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఇది మా రెండవ బ్రాంచ్ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే అద్భుతమైన డిజైన్లు,విస్తృత



శ్రేణుల కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్ని రకాల 22ఖు బంగారు ఆభరణాలు పై ఫ్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు. వివిఎస్ క్లారిటీ ఈ ఎఫ్ కలర్ ఐజిఐ సర్టిఫైడ్ డైమండ్ క్యారెట్స్ ఒన్ =ం. 49,500/- నుండి ప్రారంభం.అలాగే సాధారణ వెండి వస్తువులపై తరుగు లేదు, మజూరి లేదు, జీఎస్టీని కూడా మీ తరుపున మీమే చెల్లిస్తాము. అదనముగా కేజి వెండి వస్తువుల కొనుగోలు పై కేజి కి 15,000/- వరకు తగ్గింపు.ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే! ప్రతి ఒక్కరూ షోరూమ్‌కు విచ్చేసి,ప్రత్యేక డిజైనర్ కలెక్షన్లు ఎంపిక చేసుకొని ఈ అద్భుత ఆఫర్లను వినియోగించుకోవాలని సంస్థ తరపున కోరారు.
ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్ రాజు, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో మల్లన్న స్వామి

# కల్యాణ మహోత్సవం..

**కల్యాణ మహోత్సవంలో పాల్గొని:ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. -ప్రజా ప్రతినిధులు..**




**ప్రజావినికిడి,(నందిగామ):**
మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికి మంచి జరగాలని వేడుకున్నారు. ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నవీన్



రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ అరుణ రాజు,నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి,మాజీ పిఎస్ చైర్మన్ విట్టల్,మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి రవీందర్,మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,ఉపసర్పంచ్ రాజు బీఆర్ఎస్ నాయకులు అలాగే వార్డు మెంబెర్స్ సత్యనారాయణ,వెంకటేశ్వర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి ప్రభు,అనిత,అశోక్,శ్రీకాంత్,ఉషామహేష్ రెడ్డి,మమత,కిరణ్ గౌడ్, ప్రభాకర్,యువ నాయకులు శివా చారి, అన్వారీరాజు,అన్వర్,అబ్బాస్,కోరే రాజు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన

# టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తెలంగాణ స్టేట్. సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్ క్లాస్మేట్ ఉమామహేష్ కూతురు హేమబింధు, ప్రశాంత్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్ మాసబ్ టాంక్ హైదరాబాద్ లో హేమబింధు, ప్రశాంత్ ల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, బాలాజీ గోస్వామి, భాస్కర్, మురళీ కృష్ణ, రఘునాథరెడ్డి, శంకర్, సి.శ్రీనివాస్, శ్రీకాంత్,నాని,వీర స్వామి గౌడ్ పాల్గొన్నారు.

# అడుక్కోవడం కాదు..పోరాడితేనే హక్కులు సాధించవచ్చు..

## సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి..

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్టు 'అడుక్కోవడం కాదు,పోరాడితేనే హక్కులు సాధించవచ్చు' అని సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చాడ వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హిమయత్ నగర్ లో ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం ఎన్.సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఆదివారం జరిగిన సర్వశిక్ష అభియాన్ సి.ఆర్.పి యూనియన్ రాష్ట్ర సదస్సులో సి.ఆర్.పి తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కూనంనేని సాంబశివరావు, ముఖ్య సలహాదారులుగా యస్.బాల్ రాష్ట్ర అధ్యక్షులుగా పాద్య నాగేశ్వరావు రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి సునీల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్ట దేవేందర్,రాష్ట్ర కోశాధికారి రామ్ కుమార్,రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ పోలె రమేష్ ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సి.ఆర్.పి యూనియన్ తెలంగాణ(సియుటి) ఇకపై ఎఐటియుసి అనుంధ సంస్థగా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, సి.ఆర్.పి యూనియన్ ఏర్పడి,హాక్కుల సాధనకై ఎఐటియుసి నాయకత్వాన్ని ఎంచుకోవడం శుభపరిణామమన్నారు. తాను ఒక ఉపాధ్యాయుడినని,వారు పడే సాధకబాధకలు తెలుసుననీ చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేక అడ్డమైన దారుల్లో యువతను ఏదో రకంగా ప్రలోభపెట్టి వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీలో కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ పర్మినెంట్ చేస్తామని హామీలు గుప్పించారు కాదా? అని అధికార ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పుడు, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు వీలు పడదనీ సున్నితంగా తిరస్కరించారని గుర్తు



చేశారు. సి.ఆర్.పి విడివిడిగా పోరాడితే ఫలితం ఉండదనీ,ఒక సంఘంలా ఏర్పడి హామీలను నేరవేర్చుకోవాలని సూచించారు. సి.ఆర్.పి హక్కుల సాధనకై సిపిఐ తరపున అసెంబ్లీలో చర్చను లేవనెత్తుతామని చాడ వెంకట్ వారికి హామీ ఇచ్చారు.
ఎఐటియుసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ యస్.బాల్ రాజ్ మాట్లాడుతూ సి.ఆర్.పి హక్కుల సాధనకై ఎఐటియుసి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోరాటాలు, ఉద్యమాలు చేయకుండా సమస్యలు పరిష్కారం కావనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.ఉద్యోగ భద్రత కల్పించకుండా, కేవలం రూ. 19,500 వేతనంతో ప్రభుత్వం సిఆర్.పి శ్రమను దోపిడీ చేస్తుందని ఆరోపించారు. ఎఐటియుసి 1920లో భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఏర్పాటైన సంస్థ అని,అప్పటి నుంచి ఇప్పటి వరకు కార్మికుల హక్కులకై నిరంతరం ఉద్యమిస్తుందని కొనియాడారు.సి. ఆర్. పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాద్య నాగేశ్వరరావు మాట్లాడుతూ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్(సిఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజీవ్ విద్యా మిషన్ భాగముగా(ఇప్పుడు సమగ్ర శిక్ష) 2012వ సంవత్సరంలో డిఎస్సి తరహాలో రోస్టర్ కం రిజర్వేషన్ మెరిట్ ప్రకారం ఇంటర్వూ ద్వారా తమని ఎంపిక చేశారన్నారు. చాలిచాలని జీతాలతో గత 13 సంవత్సరాల నుంచి కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, హ్యాబిషన్ పరిధిలో బడి బయట పిల్లలను గుర్తిస్తూ, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ మళ్లీ పాఠశాలలో చేర్పించి,వారి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సిఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి, కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్,ఆరోగ్య భీమా కింద రూ. 25 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలలో సిఆర్ 30 శాతం వెయిజీని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలలో పనిచేస్తున్న సి.ఆర్.పి టీచర్స్ పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మాధవ్‌నగర్ కాలనీలో కరెంట్ సమస్య పరిష్కారం..

## చెట్ల కొమ్మల తొలగింపు..

## మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఫిబ్రవరి 22,**
ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ఘాట్ డివిజన్ లోని మాధవ్‌నగర్ కాలనీలో నెలకొన్న కరెంట్ సమస్య పరిష్కారంలో భాగంగా విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను ఆదివారం రోజు తొలగించారు. ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్, బైరమలగూడ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతాలు ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహకారంతో చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యకు ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు



గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎలక్ట్రికల్ శాఖ అధికారులు అదేవిదంగా జీహెచ్‌ఎంసీ సిబ్బందికి కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాలనీ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమ,విజయ్,సేనా రెడ్డి,ఉయ్యాల యాదయ్య గౌడ్, డాక్టర్ ప్రణీత్, కృష్ణసాగర్, సత్తయ్య,సాగర్ పాల్గొన్నారు. అలాగే జీహెచ్‌ఎంసీ ట్రీ కటింగ్ సూపర్వైజర్ ఆనంద్,ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ ప్రవీణ్, మహేందర్, నరసింహ,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు.. రాజకీయ జబ్బు..

**ఓటుకు నోటు విధానం పోవాలి..**

**సామాన్యుడు రాజకీయం చేయలేని దుస్థితి ఎందుకు..?**

**ప్రజలు ఓటును బాధ్యతగా భావించాలి..**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాజకీయాలకు డబ్బు జబ్బు పట్టుకుందని,ఈ ధోరణిలో మార్పు రాకపోతే సామాన్యుడు రాజకీయాల్లోకి రాలేని దుస్థితి ఏర్పడుతుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికలు మొదలుకొని అంతకు ముందు జరిగిన ఎన్నికలలో డబ్బులు విపరీతంగా ఖర్చుపెట్టి ఓట్లను కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల ఓటర్లు కూడా ప్రలోభాలకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఓటు ప్రజలు బాధ్యతగా భావించాలని, కేవలం డబ్బుల కోసం ఓట్లు వేసే ధోరణి కి దూరం కావాలని అన్నారు. మరోవైపు రాజకీయాల్లో పదవుల కోసం ఉచితాలు ప్రవేశ పెడుతూ ప్రజలను బద్ధకస్తులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, వైద్యం మినహాయిస్తే దీనిని కూడా ప్రజలకు ఉచితంగా ఇవ్వడం సరికాదని ఇటీవల సుప్రీంకోర్టు కూడా చెప్పిన సంగతి ఆయన గుర్తు చేశారు.ఒకవైపు ప్రజలకు



సేవకులుగా పనిచేసిన చేయాల్సిన ఉద్యోగులు జీతాలు తీసుకుంటూ కూడా అవినీతికి పాల్పడడం, మరోవైపు సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చిన వారు కూడా అవినీతికి పాల్పడడం, ఎన్నికల్లో గెలుపు కోసం తమ అవినీతి సొమ్ముతో ఓటర్లను కూడా అవినీతి వైపు నడిపించడం దారుణం అన్నారు.ఎందరో మహానుభావులు నిస్వార్థంగా పోరాడి తమ ప్రాణాలను సైతం అర్పించి స్వాతంత్రం సంపాదిస్తే, అలాంటి స్వతంత్ర భారతదేశంలో మనం మన స్వార్థం కోసం పనిచేయడం సరికాదన్నారు. పవిత్రమైన ఓటు హక్కును ప్రజలు అమ్ముకోకూడదని ఆయన హితులు చెప్పారు.ఓటర్ పరిపాలనలో భాగస్వామి అనుకున్నప్పుడే ఓటు సక్రమంగా వినియోగం అవుతుందన్నారు. డబ్బు రాజకీయం మొదలైనప్పటి నుంచి రాజకీయాలు, పదవులు కేవలం సంపన్న వర్గాలకే పరిమితమయ్యాయి అన్నారు. మహాత్మా గాంధీ కోరిన సమానత్వం ప్రస్తుతం ఎక్కడా కనిపించడం లేదని అన్నారు. భూములు కబ్జాలు చేసి అక్రమ సొమ్ము సంపాదించే నాయకులు ఇదే నియోజకవర్గంలోని బూర్గుల రామకృష్ణారావు నిరుపేదల కోసం తన సొంత భూమిని దానం చేసిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. స్వామి వివేకానందుని మార్గంలో సమాజమంతా సమానత్వంతో ఉండేలా ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభలో ఉన్న వ్యక్తులు కూడా ఈ రోజున కులం గురించి మాట్లాడడం దారుణం అన్నారు.ఇలాంటి ధోరణిని సమాజం నుంచి దూరం చేసేందుకు వివేకానంద బాల్వాడి సెంటర్లను అప్పట్లో స్థాపించడం జరిగిందన్నారు. ఆల్ ఇండియా సంస్థ ప్రతినిధులు లక్ష్మీదేవి, రామకృష్ణ తదితరులు ఈ కేంద్రాలను చూసి తనను అభినందించారని అన్నారు. రాజకీయాలు భ్రష్టు పట్టకుండా నీతిగా నిజాయితీగా ముందుకు నడిపించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# వైద్యం వికటించి బాలుడు మృతి





**ప్రజా వినికిడి, (హిమాయత్ నగర్) :**
హైదరాబాద్లో గడువు ముగిసిన మందులు ఇచ్చిన వైద్యులు 6 నెలలబాబు మృతి చెందాడు. బండ్లగూడ జాగీరు సన్ సిటీ పరిధిలోరాము అనే 6 నెలల బాబుకు జ్వరంరావడంతో సమీపంలోనిక్రియాన్స్ ఆసుపత్రికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు అక్కడ వైద్యులు గడువు ముగిసిన మందులు ఇచ్చినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ చేశారు.మందులు ఇచ్చిన కొద్దిసేపటికే ఆరోగ్యంవిషమించి బాలుడు మృతి చెందాడు.ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని, సంబంధింతఅధికారులు విచారణ జరిపి చర్యలుతీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు.ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఆసుపత్రిడాక్టర్ల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినపోలీసులు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు తో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి బృందం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఫిబ్రవరి 22,**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు ని,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి నాయకత్వంలోని బిజెపి బృందం టివి ఛానెల్ లలో రామచందర్ రావ్ ని కామారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ని పరమర్శించడానికి హైద్రాబాద్ నుంచి బయలు దేరుటకు సిద్ధం అవడం తో పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్టు చేసి నిర్బంధించారని తెలుసుకొని వారి వెంటనే ఇంటికి వెళ్లి రాష్ట్ర చీఫ్ రామచందర్ రావ్ ని సంఘటన విషయాలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అందుకు మీరు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై చత్రపతి శివాజీ స్ఫూర్తి తో పోరాటాలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అని విజ్ఞప్తి చేసి శాలువాతో సత్కరించి, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ విగ్రహాని భాహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామిడి మహేందర్ రెడ్డి,మునగాల ప్రభాకర్ రెడ్డి, పెద్దింటి సుధాకర్,వి బి లక్ష్మణ్ రాజ్ బాస్కర్, ప్రదీప్,పాల్గొనడం జరిగింది.

## తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ జాబితా - 1.70కోట్ల మంది ఓటర్ల తొలగింపు

**గుజరాత్** :ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1.70 కోట్లకుపైగా ఓటర్లను ఈసీ తొలగించింది. గతేడాది అక్టోబరులో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి మునుపు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 21.45 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ప్రచురించిన తుది ఓటరు జాబితాలో ఓటర్ల సంఖ్య 19.75 కోట్లకు తగ్గింది. అంటే ఓటర్ల సంఖ్యలో 7.93శాతం తగ్గుదల నమోదైంది.గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, గోవా, కేరళ, పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్‌కు చెందిన తుది ఓటరు జాబితాలను ఈసీ గతవారం విడుదల చేసింది. వాటిని విశ్లేషించగా ఈ గణాం కాలు బయటపడ్డాయి. ఓటరు జాబితాల నుంచి అనర్హులను తొలగించాలన్న లక్ష్యంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవర ణకు ఈసీ శ్రీకారం చుట్టింది. తొలుత బిహార్‌లో ఈ ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుతం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోంది.గుజరాత్? లో అత్యధికం- కేరళలో అత్యల్పంఇక అత్యధిక తగ్గుదల గుజరాత్? రాష్ట్రంలో ఉంది. ఓటర్ల జాబితాలో నుంచి 68.12 లక్షల పేర్లు తొలగించారు. దీంతో అక్కడ ఓటర్ల సంఖ్య 5.08 కోట్ల నుంచి 4.40 కోట్లకు చేరుకుంది. అంటే 13.4 శాతం తగ్గింది.మధ్యప్రదేశ్?లో ఓటర్ల జాబితా నుంచి 34.35 లక్షల పేర్లు తొలగించారు. ఆ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య




5.74 కోట్ల నుంచి 5.39 కోట్లకు చేరింది. అంటే 5.96శాతం తగ్గుదల నమోదైంది.రాజస్థాన్?లో 31.36 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 5.46 కోట్ల నుంచి 5.15 కోట్లకు చేరింది. అంటే 5.74శాతం తగ్గుదల నమోదైంది.ఛత్తీస్‌గఢ్?లో ఓటర్ల జాబితా నుంచి 24.99 లక్షల పేర్లను తొలగించారు. ఓటర్ల సంఖ్య 2.12 కోట్ల నుంచి 1.87 కోట్లకు చేరుకుంది. 11.77 శాతం తగ్గుదల నమోదైంది.కేరలో అత్యల్పంగా పేర్లును తొలగించారు. ఓటర్ల జాబితా నుంచి 8.97 లక్షల పేర్లు తొలగించారు. 3.22 శాతం తగ్గుదల నమోదై ఓటర్ల సంఖ్య 2.78 కోట్ల నుంచి 2.69 కోట్లకు చేరింది.గోవాలో 1.27 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. అంటే 10.7శాతం తగ్గుదల నమోదైంది.కేంద్రపాలిత ప్రాంతాలుఅండమాన్ అండ్ నికోబార్ లో అత్యధిక శాతం తగ్గుదల నమోదైంది. 52,364 పేర్లు తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3.10 లక్షల నుంచి 2.58 లక్షలకు చేరుకుంది. అంటే 16.87 శాతం ఓటర్లు తగ్గారు.పుదుచ్చేరిలో 77,367 ఓటర్ల పేర్లను తొలగించారు. దీంతో 7.5శాతం ఓటర్లు తగ్గారు.లక్షద్వీప్?లో కేవలం 206 పేర్లను మాత్రమే తొలగించారు. అంటే 0.36శాతం ఓటర్లు తగ్గారు.ఇప్పటి వరకు 2.16 కోట్ల ఓటర్లు తొలగింపుఅసెంబ్లీ ఎన్నికలకు ముందు బిహార్?లో ఎస్?ఐఆర్? ప్రక్రియ తర్వాత విడుదల చేసిన గణాంకాలను కూడా కలుపుకుంటే మొత్తం తొలగింపుల సంఖ్య 2.16 కోట్లకు చేరాయి. అంటే 7.37 శాతం మంది ఓటర్ల పేర్లు తొలగించారు. బిహార్?లో 2025 జూన్?లో 7.89 కోట్ల ఓటర్లు ఉన్నారు. సెప్టెంబర్ 2025లో 7.43 కోట్లకు తగ్గుదలఇంకా విడుదల కావాల్సిన రాష్ట్రాలుతమిళనాడు, బంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ఓటర్ల జాబితా ఇంకా పూర్తిగా విడుదల కాలేదు. తమిళ నాడు తుది జాబితా సోమవారం విడుదల కానుంది. బంగాల్ లో దశలవారీగా విడుదల అవుతుంది. ఉత్తరప్రదేశ్ ఏప్రిల్ 6న తన జాబితాను విడుదల చేస్తారు.ఎస్ఐఆర్ బదులుగా స్పెషల్ రివిజన్?ను చేపట్టారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 10న పూర్తి అయ్యింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 2.45 కోట్ల ఓటర్లు ఉన్నారు. ముసాయిదా జాబితాలో 2.52 కోట్లు కాగా, తుది జాబితాలో 2.49 కోట్ల ఓటర్లు ఉన్నారు

## హస్తినాపురం డివిజన్ లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి కార్యకర్తలు

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఫిబ్రవరి 22,**
బాన్సువాడలో తీవ్రవాదుల రాళ్లదాడిలో నష్టపోయిన బాధితులను అలాగే కామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తల దాడులకు గురైన బీజేపీ కార్యకర్తలను పరామర్శించేందుకు హైదరాబాద్ నుండి బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎం. రామచంద్రరావు ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుఈ అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా హస్తినాపురం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు యువ మోర్చా అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



# రచయిత బొగ్గుల శ్రీనివాస్‌ది హత్యే

### ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో స్నేహితుడే బలి తీసుకున్నాడు.. రూ.5 లక్షల సుపారీ ఇచ్చి హత్య

### పథకం ప్రకారం తీసుకెళ్లి.. కత్తులతో పొడిచి, రాడ్లతో కొట్టి ప్రాణం తీసిన వైనం -నలుగురు నిందితుల అరెస్ట్








**కూసుమంచి, ఫిబ్రవరి 22 ప్రజావినికిడి,**
రచయిత, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్(36) మరణంలో మిస్టరీ వీడింది. ఆర్థిక వివాదాల నేపథ్యంలో శ్రీనివాస్‌ను అతని స్నేహితుడే హత్య చేయించాడని తేలింది. కేసు వివరాలను పోలీసులు ఆదివారం విలేకరులకు వెల్లడించారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు జలాశయంలో ఫిబ్రవరి 14న ఓ కారు బోల్తాపడింది. అందులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడిని ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం అల్లూరుకు చెందిన బొగ్గుల శ్రీనివాస్‌గా గుర్తించారు. మృతదేహం కారు వెనుక సీట్లో ఉండడం, శరీరంపై గాయాలు, ప్రమాద సమయంలో ఓ వ్యక్తి పరారయ్యాడన్న సమాచారంతో అనుమానించిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు.

### ఆర్థిక లావాదేవీల వల్లే హత్య

గొల్ల అలియాస్ బొగ్గుల శ్రీనివాస్ రచయితగా, యూట్యూబర్‌గా చాలా గుర్తింపు పొందాడు. శ్రీనివాస్‌తో పాటు మేకల వేణుమాధవ్‌రెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్ సిల్వర్ జూబ్లీ కళాశాలలో చదువుకున్నారు. వేణుమాధవ్‌రెడ్డి.. మేకా ప్రాజెక్ట్స్ అనే కంపెనీ పెట్టి సబ్‌కాంట్రాక్ట్ పనులు చేస్తున్నాడు. కొంతకాలం క్రితం జరిగిన కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వీరిద్దరూ కలుసుకున్నారు. తనకు బొగ్గుల బీబీక్యూ పేరిట జీఎస్టీ లైసెన్స్ ఉందని శ్రీనివాస్ తన స్నేహితుడు వేణుమాధవ్‌కు చెప్పాడు. బొగ్గుల బీబీక్యూ పేరు మీద నకిలీ ఇన్‌వాయిసీలు, సేల్స్ ఫైల్స్ చేసి లాభాలు పొందవచ్చని వేణుమాధవ్ ఈ సందర్భంగా శ్రీనివాసీకు చెప్పాడు. వచ్చిన లాభాల్లో తనకు 50 శాతం వాటా ఇస్తే ఈ పనికి తాను సిద్ధమని శ్రీనివాస్ షరతు పెట్టాడు. ఇరువురు అంగీకరించగా 2022-25వరకు జీఎస్టీ ఫైలింగ్‌తో రూ.90లక్షల వరకు సంపాదించారు. అందులో శ్రీనివాస్ వాటాగా రూ.45లక్షలు రావాల్సి ఉండగా.. వేణుమాధవ్‌రెడ్డి రూ.15లక్షలు మాత్రమే ఇచ్చాడు. ఆర్థిక ఇబ్బందులున్నాయని, మిగిలిన మొత్తాన్ని కొన్ని రోజుల తర్వాత ఇస్తానని చెప్పాడు. ఈ క్రమంలో జీఎస్టీ అవకతవకలకు సంబంధించి వేణుమాధవ్, శ్రీనివాసీకు జీఎస్టీ శాఖ నుంచి నోటీసులు అందాయి. బొగ్గుల బీబీక్యూ లైసెన్స్‌ను జీఎస్టీ అధికారులు బ్లాక్‌లిస్టులో పెట్టారు.
దీంతో శ్రీనివాస్ తనకు చెల్లించాల్సిన రూ.30లక్షలు ఇవ్వాలని, బ్లాక్‌లిస్టులో ఉన్న జీఎస్టీ లైసెన్స్‌ను యాక్టివేట్ చేయించాలని వేణుమాధవ్‌రెడ్డిని అడిగాడు. లైసెన్స్ పునరుద్ధరణకు ప్రయత్నించగా.. వారు చేసిన అవకతవకలకు గాను రూ.కోటి వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. దాంతో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. శ్రీనివాసీకు రూ.30లక్షలు ఇవ్వాల్సి ఉండటం, లైసెన్స్ యాక్టివేట్ కోసం జరిమానా చెల్లించాలనడం, ఇతరత్రా ఆర్థిక భారాలతో సతమతమైన వేణుమాధవ్‌రెడ్డి.. శ్రీనివాసీసను అడ్డుతొలగించుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని భావించాడు. శ్రీనివాసీసను హత్య చేయించేందుకు కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ హఫీజ్, మహ్మద్ అజ్మత్ ఆలీఖాన్‌కు సుపారీగా రూ.5లక్షలు చెల్లించాడు.

### డబ్బిస్తానని నమ్మించి తీసుకెళ్లి..

బకాయి డబ్బు ఇస్తానంటూ శ్రీనివాసీసను నమ్మించిన వేణుమాధవ్‌రెడ్డి.. డబ్బు కోసం విజయవాడ వెళదామని చెప్పి ఈనెల 13న రాత్రి శ్రీనివాస్‌ను హైదరాబాద్ నుంచి కారులో తీసుకెళ్లాడు. అప్పటికే కారులో సుపారీ గ్యాంగ్ ఉంది. అయితే, 14న తెల్లవారుజామున కారును నకిరేకల్ నుంచి జనగామ వెళ్లే రహదారి వైపు మళ్లించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. అక్కడ శ్రీనివాసీసపై కత్తులు, రాడ్లతో దాడిచేసి హత్య చేశారు. అనంతరం ప్రమాదంగా చిత్రీకరించాలని కారును నిందితుల్లో ఒకరైన అజ్మత్ అలీఖాన్‌కు ఇచ్చి ఖమ్మం వైపు పంపారు. కారు వెనుక సీట్లో శ్రీనివాస్ మృతదేహం ఉండగా.. అజ్మత్ కారును పాలేరు జలాశయంలో దూకించాడు. అనంతరం కారులో నుంచి దూకి పరారయ్యాడు. ఈ క్రమంలో అజ్మత్ కాళ్లకు గాయాలయ్యాయి. అయితే, మృతదేహం పరిస్థితి, ఘటనాస్థలం నుంచి ఓ వ్యక్తి పరారయ్యాడనే సమాచారంతో పోలీసులు.. సీసీ ఫుటేజీలు, ఫోన్‌కాల్ సిగ్నల్స్, ఇతర సాంకేతిక ఆధారాల ప్రకారం శ్రీనివాసీసది సుపారీ హత్యగా తేల్చారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్

**మెదక్, ఫిబ్రవరి 22:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టయ్యారు. ఆదివారం నాడు బాన్సువాడ వెళ్తున్న ఆయన్ని పెద్దశంకరంపేట వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు రాజాసింగ్‌ను తరలించారు. బాన్సువాడ, కామారెడ్డిలలో ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును తార్నాకలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. కామారెడ్డికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కామారెడ్డి, బాన్సువాడలో హైటెన్షన్ ఎందుకంటే..?తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కామారెడ్డి చైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డితోపాటు ఆయన తండ్రిపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపణలు చేశారు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దీనిపై కాంగ్రెస్, బీజేపీకి చెందిన కింద స్థాయి నేతలు సైతం ఆరోపణలు, ప్రత్యారోపణలు



చేసుకున్నారు. ఈ వివాదం తీవ్రస్థాయికి చేరుకుంది. అదే సమయంలో కాంగ్రెస్ నేత.. బీజేపీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి కారులో వెళ్లేందుకు ప్రయత్నించారు. అందుకు బీజేపీ కార్యకర్తలు వ్యతిరేకించారు. స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేత కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు వర్గాలను చెదరగొట్టారు. మరోవైపు ఇదే జిల్లా బాన్సువాడలోని ఒక సూపర్ మార్కెట్‌లో ఒక మతానికి చెందిన పాట పెట్టడంపై మరో మతానికి చెందిన వ్యక్తి అభ్యంతరం వ్యక్తం చేశాడు. దాంతో వివాదం చెలరేగింది. ఈ వాగ్వాదం పెద్దది కావడంతో.. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వారిపై ఒక వర్గం వారు రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేయక తప్పలేదు.

# అంకెల గారడీతో ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 :** రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఆదాయ లక్ష్యా లను నిర్ణయించి, అధిక అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం దిశగా నెడుతోందని బీఆర్ఎస్ శ్రీమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. కాగ్ నివేదికలో వెల్లడైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై విశ్లేషణాత్మక నివేదికలో తీవ్ర విమర్శలు గుప్పించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ?2.29 లక్షల కోట్లకు పైగా ఆదాయ లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, రూ. 1.38 లక్షల కోట్లు మాత్రమే వసూలు చేసిందని దాసోజు శ్రవణ్ తెలిపారు. జనవరి 2026 నాటికి సుమారు 60 శాతం మాత్రమే వసూలు చేయగలిగిందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలి ఉండగా భారీ లోటు కనిపించడం బడ్జెట్ సూచిస్తోందన్నారు. ప్రజలకు కాగితాలపై అభివృద్ధి చూపిస్తూ వాస్తవ ఖజానా ఖాళీ అవుతోందని విమర్శించారు. టార్గెట్ 100 శాతమైతే.. సాధించింది కేవలం 60 శాతం మాత్రమేనని.. ఇది కేవలం కాంగ్రెస్ మార్క్



కాగితపు సిరి అని వ్యాఖ్యానించారు. రియల్ ఎస్టేట్ రంగానికి రివర్స్ గేర్ పడుతోందని దాసోజు శ్రవణ్ విమర్శించారు. స్టాంపులు, రిజిస్ట్రే షన్ శాఖ ఆదాయంలో కూడా గణనీయమైన తగ్గుదల నమోద ందని తెలిపారు. 19,087 కోట్ల లక్ష్యానికి వ్యతిరేకంగా సుమారు 12,345 కోట్ల వరకే వసూళ్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన ఆధారంగా నిలిచిన రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం మందగమనంలో ఉందని, పెట్టుబ డిదారుల విశ్వాసం తగ్గడం ఇందుకు కారణమని ఆరోపిం చారు.ఎక్సైజ్ ఆదాయ లక్ష్యాలు కూడా వాస్తవ మార్కెట్ పరిస్థితు లను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయించబడ్డాయని దాసోజు శ్రవణ్ తెలిపారు. ?27,623 కోట్ల లక్ష్యానికి జనవరి నాటికి సుమారు 19,083 కోట్లు మాత్రమే వసూలైనట్లు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఆదాయ సాధన శాతం తగ్గిందని, ఇది ఆర్థిక ప్రణాళికల వైఫల్యాన్ని చూపిస్తోందన్నా రు. ఢిల్లీ యాత్రలు కేవలం ఫొటోషూట్లకే పరిమితమయ్యాయని దాసోజు శ్రవణ్ విమరి ్శంచారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు కూడా ఆశించిన స్థాయిలో అందలేదని నివేదికలో పేర్కొన్నారు. ?22,782 కోట్ల గ్రాంట్లు అంచనా వేయగా జనవరి నాటికి సుమారు ?4,213 కోట్లు మాత్రమే వచ్చినట్లు తెలిపారు. అలాగే నాన్‌ట్యాక్స్ ఆదాయం లక్ష్యానికి కూడా చాలా తక్కువ వసూళ్లు నమోద య్యాయని పేర్కొన్నారు. కేంద్రంతో సమన్వయం లోపించడం వల్లే రాష్ట్రానికి రావాల్సిన నిధులు తగ్గాయని విమర్శించారు.




## ఎవరూ అధైర్యపడొద్దు.. బీఆర్ఎస్ అండగా ఉంటుంది.. మూసీ బాధితులకు సబితా ఇంద్రారెడ్డి భరోసా



గాంధీ సరోవర్ పేరిట మధు పార్క్ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌పై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా మూసీ బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని మూసీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుతో వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మూసీ డెవలప్‌మెంట్ చేసుకోండి కానీ.. మా ఇండ్లను మాత్రం లాక్కోకండని సూచించారు.రంగారెడ్డి జిల్లాలో భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మూసీ ప్రాజెక్టులో గాంధీ విగ్రహం అవసరమే లేదని తెలిపారు.ఈ ప్రభుత్వానికి మానవత్వం లేదని మండిపడ్డారు. ఒక్క ఇళ్లను కూడా టచ్ చేయకుండా రేవంత్ రెడ్డి అరాచకాన్ని మేం అడ్డుకుంటామని తెలిపారు. ఎవరూ అధైర్య పడొద్దని.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఒక్క ఇళ్లను కూడా టచ్ చేయకుండా మూసీ డెవలప్‌మెంట్ చేయాలని కేసీఆర్ సూచించారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మూసీ బాధితుల ఆవేదన చాలా బాధగా అనిపిస్తోందని అన్నారు. మూసీ అని చెప్పి ప్రజల ఇల్లు కూల్చడం సరికాదని హితవు పలికారు.

## టైం దాటినా మొదలుకాని గురుకుల ప్రవేశ పరీక్ష.. ర్యాలంపాడు పరీక్షా కేంద్రం వద్ద తల్లిదండ్రుల ఆందోళన



**జోగులాంబ గద్వాల జిల్లా :** ధరూర్ మండలం ర్యాలంపాడు గురుకుల పాఠశాలలో ఆదివారం జరగాల్సిన గురుకుల (ఎంట్రెన్స్ ఎగ్జామ్)ప్రవేశ పరీక్ష నిర్వహణలో తీవ్ర గందరగోళం నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటలకే ప్రారంభం కావాల్సి ఉండగా.. సమమం దాటిపోయి గంటలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్ష కోసం దూర ప్రాంతాల నుంచి తమ పిల్లలను తీసుకొచ్చిన తల్లిదండ్రులు, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ స్కూల్ గేట్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు.పరీక్ష నిర్వహణా లోపంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నిర్వాహకులు సరైన సమాధానం రాకపోవడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు పరిస్థితులు పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## వేలల్లో ఉన్న భక్తుల సంఖ్య లక్షలకు చేరింది కొమురవెళ్లి మల్లన్న సన్నిధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్



**కొమురవెల్లి :** మధ్యాహ్నం 12.00 గంటలకు మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కొమురవెల్లి ఆలయ అభివృద్ధి జరిగిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధితో కొమురవెల్లిలో వేలల్లో ఉన్న భక్తుల సంఖ్య లక్షలకు చేరిందని..నాటి మంత్రి హరీష్ రావు పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. భక్తుల వసతి కోసం 50 కాటేజీల నిర్మాణం చేపట్టామన్నారు. ఏడాదికి ఆలయ వార్షిక ఆదాయం 50 లక్షలు ఉంటే ఇప్పుడు 20 కోట్లకు పెరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఎలాంటి అభివృద్ధి లేదు.రైల్వే స్టేషన్ ప్రారంభమైనా రైళ్లు ఆగడం లేదు.. రైళ్లు ఆపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయానికి భక్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికే ఖర్చు చేయాలన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం.. మూడు కార్లు ధ్వంసం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఆదివారం ఒక భారీ ప్రమాదం జరిగింది. అతి వేగంతో దూసుకొచ్చిన ఒక ఖరీదైన ఫెరారీ కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టి, అదుపు తప్పి అవతలి వైపు నుంచి వస్తున్న మరో కారుపైకి దూసుకెళ్లింది. ఈ వేగానికి ఆ కారును వెనుక నుంచి వస్తున్న ఇంకో కారు కూడా ఢీకొనడంతో వరుసగా మూడు వాహనాలు దెబ్బతిన్నాయి.ఈ ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, కోట్లు విలువ చేసే ఫెరారీ కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. అయితే, అదృష్టవశాత్తూ కార్లలో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రాణాపాయం కలగలేదు. అందరూ సురక్షితంగా బయటపడటంతో అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దెబ్బతిన్న వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అసలు ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీలంక స్పిన్నర్ల జోరు.. అర్ధశతకంతో ఇంగ్లండ్‌ను ఆదుకున్న సాల్ట్



పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 తొలి పోరులో ఇంగ్లండ్ ఆరంభంలో తడబడినా పోరాడగలిగే స్కోర్ చేసింది. శ్రీలంక స్పిన్నర్లు దునిత్ వెల్లలాగే(3-26), థీక్షణల(2-21)లు అద్భుతంగా కట్టడి చేయడంతో టాపార్డర్, మిడిలార్డర్ తేలిపోయింది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్(62) ఒత్తిడిలోనూ అర్ధ శతకంతో మెరిశాడు. ఆఖర్లో విల్ జాక్స్(13), జేమీ ఓవర్టన్(10 నాటౌట్)లు దూకుడుగా ఆడడంతో ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది.నాకౌట్ దశలో శ్రీలంక స్పిన్నర్లు చెలరేగిపోయారు. పటిష్టమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేశారు. దునిత్ వెల్లలాగే(3-26) టాపార్డర్‌ను పడగొట్టి ఆరంభంలోనే దెబ్బ కొట్టాడు. డేంజరస్ జోస్ బట్లర్(7)ను వికెట్ల ముందు అతడు దొరకబుచ్చుకోగా .. కాసేపటికే జాకబ్ బెథెల్(3)ను మహీశ థీక్షణ(2-21) ఔట్ చేయడంతో పవర్ ప్లేలోనే ఇంగ్లండ్ రెండో వికెట్ కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న టామ్ బ్యాంటన్(6)ను శనక రనౌట్ చేయగా.. హ్యారీ బ్రూక్(14)ను ఎల్బీగా వెనక్కి పంపిన వెల్లలాగే ఇంగ్లండ్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు.స్పిన్ వ్యూహాన్ని ఛేదిస్తూఓ వైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్() పట్టుదలగా ఆడాడు. లంక స్పిన్ వ్యూహాన్ని ఛేదిస్తూ అర్ధ శతకంతో జట్టును ఆదుకున్నాడు. భారీ స్కోర్ దిశగా సాగుతున్న సాల్ట్‌ను సైతం వెల్లలాగేఔట్ చేసి పరుగుల వేగాన్ని కట్టడి చేశాడు. ఆ తర్వాత ఆల్‌రౌండర్ సామ్ కరన్(11) సైతం విఫలమవ్వగా.. విల్ జాక్స్ (13 ) బాధ్యత తీసుకున్నాడు.మధుశనక ఓవర్లో రెండు ఫోర్లతో స్కోర్ 130 దాటించాడు. కానీ, పెద్ద షాట్‌కు యత్నించి వెల్లలాగే చేతికి చిక్కాడు. ఆ తర్వాతి బంతికే ఆర్చర్ మిడ్ వికెట్‌లో హేమంత డైవింగ్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఆఖరి ఓవర్లో జేమీ ఓవర్టన్(10 నాటౌట్) సిక్సర్ బాదగా లంకకు ఇంగ్లండ్150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

# పోస్టాఫీసులో కేవలం ఏడాదికి రూ.899తో రూ.15 లక్షల ఇన్సూరెన్స్!



ప్రజలు ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పోస్టల్ మెయిల్ ద్వారా అనేక రకాల పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తోంది . అయితే ప్రభుత్వం అందించే ఈ ఉత్తేజకరమైన పథకాల గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం గమనార్హం. ఈ పరిస్థితిలో ప్రభుత్వం పోస్టల్ మెయిల్ ద్వారా అందించే అద్భుతమైన ప్రమాద బీమా పథకాన్ని గురించి తెలుసుకుందాం.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఙ్రాదీ) కొత్త వ్యక్తిగత ప్రమాద బీమా పథకాలను అందిస్తోంది. ఇది చాలా తక్కువ ప్రీమియంతో పెద్ద మొత్తంలో రక్షణను అందిస్తుంది. హెల్త్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాలలో మొత్తం మూడు పథకాలను అందిస్తున్నారు.హెల్త్ ప్లస్ ఆప్షన్ 1: ఈ పథకం రూ. 5 లక్షల బీమా రక్షణను అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే, కుటుంబానికి ఒకేసారి మొత్తం అందిస్తుంది. దీనితో పాటు పిల్లల వివాహ ఖర్చుల కోసం రూ. 50,000 అందిస్తుంది. ఏదైనా ఎముక విరిగిన సందర్భంలో రూ. 25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ పథకం కోసం వార్షిక ప్రీమియం రూ. 355 వరకు ఉంటుంది.హెల్త్ ప్లస్ ఆప్షన్ 2: ఈ పథకం రూ. 10 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే కుటుంబానికి పూర్తి మొత్తం అందిస్తుంది. ఎముక పగుళ్లకు రూ. 25,000, వైద్య ఖర్చుల కోసం రూ. 1 లక్ష వరకు చెల్లిస్తారు. అంతేకాకుండా పాలసీదారుడు కోమాలోకి వెళితే మీరు పెట్టుబడి పెట్టిన మొత్తంలో 1 శాతం వరకు పొందుతారు. దీని ప్రీమియం రూ.565 వరకు ఉంటుంది.హెల్త్ ప్లస్ ఆప్షన్ఎ 3: ఈ పథకం రూ. 15 లక్షల వరకు బీమా కవరేజీని అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే కుటుంబానికి ఒకేసారి మొత్తం అందిస్తుంది. అదనంగా పిల్లల వివాహ ఖర్చుల కోసం రూ. 50,000 అందిస్తుంది. అదనంగా ఇది ఎముక పగుళ్లు, వైద్య ఖర్చులు, కోమా, ల ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. దీని వార్షిక ప్రీమియం రూ.899.

# ట్వంటీ20 వరల్డ్ కప్: ఆ టాప్ టీమ్స్‌కు నో ఛాన్స్..




భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్ సూపర్ 8 రౌండ్ కు చేరుకుంది. సూపర్ 8 గ్రూప్ ఏ-లో భారత్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. అలాగే గ్రూప్-బీలో శ్రీలంక, పాకిస్తాన్, న్యూజీలాండ్, ఇంగ్లాండ్ జట్లు ఉన్నాయి. సూపర్ 8 రౌండ్ లో భాగంగా శనివారం (ఫిబ్రవరి21)న పాకిస్తాన్- న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన కీలక మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 22), ఇంగ్లండ్, శ్రీలంక జట్లు అమీ తుమీ తేల్చుకోనుండగా, మరో మ్యాచ్ లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఇలా సూపర్ 8 స్టేజ్ లో ఉన్న రెండు గ్రూపుల్లో టాప్ 2గా నిలిచిన నాలుగు జట్లకు సెమీస్ బెర్తులు ఖరారవుతాయి. ఈ క్రమంలో సెమీస్ బెర్తులపై ఒక్కొక్కరు ఒక్కో రకంగా విశ్లేషిస్తున్నారు. ఏయే జట్లు నాకౌట్ స్టేజ్ కు చేరుకుంటాయోనని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఏఐ గ్రోక్ కూడా తన అంచనాలను చెప్పేసింది.టీ 20 ప్రపంచకప్ లో సెమీస్ కు ఏయే జట్లు చేరతాయన్న దానిపై గ్రోక్ ను ఎక్స్ లో ఓ యూజర్ ప్రశ్నించాడు. దీనిపై స్పందించిన గ్రోక్.. షాకింగ్ రిజల్ట్స్ ఇచ్చింది. సూపర్ 8లో గ్రూప్ ఏ నుంచి భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయని చెప్పిన గ్రోక్.. గ్రూప్ బీ నుంచి పాకిస్తాన్, ఇంగ్లండ్ జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయట. ఓవరాల్ గా భారత్, విండీస్, పాకిస్తాన్, ఇంగ్లండ్ నాకౌట్ రేసుకు చేరుకుంటాయని గ్రోక్ అంచనా వేసింది. అయితే ఇందులో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పేరు లేకుండడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్ పేరు ఉండటంతో క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. అయితే పాకిస్తాన్ ఎందుకు సెమీస్ చేరుతుందో ఏఐ గ్రోక్ ఒక విశ్లేషణ కూడా ఇచ్చింది. పాకిస్తాన్ పేస్ అటాక్ బాగుందని, బ్యాటింగ్ ఆర్డర్ డెప్త్ కూడా సూపర్బ్ గా ఉందని గ్రోక్ అంచనా వేసింది. ఈ సందర్భంగా ఆసీస్ పై తాజాగా పాకిస్తాన్ సాధించిన టీ20 సిరీస్ క్లీన్ స్వీప్ ను కూడా ఏఐ గ్రోక్ గుర్తు చేసింది. మరి ఈ అంచనాలు నిజమవుతాయో? లేదో? చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# మీరు ఎస్‌బీఐలో రూ.50 లక్షల హోమ్ లోన్ తీసుకుంటే EMI ఎంత కట్టాలి?




మీరు హోమ్ లోన్ తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే లోన్ తీసుకునే ముందు మీ ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేయడం చాలా ముఖ్యం. రుణం నుండి ఆదాయ నిష్పత్తికి ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. మీకు ఇప్పటికే కొనసాగుతున్న రుణం ఉంటే వీలైనంత వరకు దాన్ని చెల్లించి, ఆపై హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడం తెలివైన చర్య.ఈ రోజుల్లో ఉద్యోగం చేసే వారికి ఇల్లు కొనడం అంత సులభం కాదు. చాలా సార్లు, ప్రజలు ఇల్లు కొనడానికి గృహ రుణాలపై ఆధారపడవలసి వస్తుంది. గృహ రుణం పొందడానికి మంచి క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. మంచి క్రెడిట్ స్కోరు తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందడానికి మీకు సహాయపడుతుంది. అయితే సిబిల్ స్కోర్ సరిగ్గా లేకుంటే లోన్ పొందడం కష్టం కావచ్చు.

దేశంలో నీటి అడుగున తొలి రోడ్డు, రైలు సొరంగం..

ఇక 6 గంటల ప్రయాణం నిమిషాల్లోనే.బేసిక్ హోమ్ లోన్ వ్యవస్థాపకుడు అతుల్ మోంగా మీడియాతో మాట్లాడుతూ, కస్టమర్ క్రెడిట్ స్కోరు అతనికి గృహ రుణం వస్తుందా లేదా అనేది నిర్ణయిస్తుందని అన్నారు. అతను రుణం పొందినట్లయితే వడ్డీ రేటు కూడా ఎక్కువగా క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుంది. అతని ప్రకారం, ప్రతి వ్యక్తి గృహ రుణం కోసం దరఖాస్తు చేసుకునే ముందు తన క్రెడిట్ నివేదికను తనిఖీ చేయాలి. నివేదికలో ఏదైనా లోపం లేదా వ్యత్యాసం ఉంటే, దానిని సరిదిద్దడం చాలా ముఖ్యం.దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×), గృహ రుణాలపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తుంది. ఎస్‌బీఐ గృహ రుణ వడ్డీ రేట్లు ప్రస్తుతం 7.25% నుండి 8.45% వరకు ఉన్నాయి. గరిష్ట గృహ రుణానికి వడ్డీ రేటు 7.50% నుండి 8.70% వరకు ఉంటుంది. ఎస్‌బీఐ టాప్-అప్ లోన్ వడ్డీ రేటు 7.75% నుండి 10.50% వరకు ఉంటుంది. అయితే ఆస్తిపై రుణంపై వడ్డీ రేటు 8.95% నుండి 10.50% వరకు ఉంటుంది.¯ాచీా ×అఝ హోమ్ టాప్-అప్ లోన్ పై వడ్డీ రేటు దాదాపు 8.10% ఉంటుంది.రూ.50 లక్షల గృహ రుణంపై జువీ× ఎంత అవుతుంది?మీరు ఎస్‌బీఐ నుండి రూ.50 లక్షల గృహ రుణాన్ని 30 సంవత్సరాల పాటు 7.25% వడ్డీ రేటుతో తీసుకుంటే మీ నెలవారీ జువీ× దాదాపు రూ.34,109 అవుతుంది. ఈ కాలంలో మీరు మొత్తం రూ.72,79,173 వడ్డీని చెల్లిస్తారు. మీరు అదే రుణాన్ని 25 సంవత్సరాలు తీసుకుంటే నెలవారీ జువీ× దాదాపు రూ.36,140 ఉంటుంది. మొత్తం వడ్డీ చెల్లింపు రూ.58,42,103 వరకు ఉంటుంది.బంగారం, వెండికి బ్రేకులు.. హైదరాబాద్‌లో తులం గోల్డ్ ఎంతంటే..అదేవిధంగా మీరు లోన్ కాలపరిమితిని 20 సంవత్సరాలకు ఉంచినట్లయితే నెలవారీ జువీ× దాదాపు రూ.39,519 ఉంటుంది. అలాగే చెల్లించాల్సిన మొత్తం వడ్డీ రూ.44,84,512 అవుతుంది. కాలపరిమితిని తక్కువగా ఉంచడం వల్ల ఈఎంఐ పెరుగుతుంది. కానీ మొత్తం వడ్డీలో పెద్ద ఆదా అవుతుంది.బ్యాంకులు సాధారణంగా కస్టమర్ నెలవారీ జీతంలో 50% వరకు జువీ×ని అనుమతిస్తాయి. అయితే మీకు ఇతర ప్రధాన రుణాలు ఏవీ కూడా ఉండకూడదు. ఈ రోజుల్లో చాలా మంది ఒకేసారి బహుళ రుణాలు తీసుకుంటారు. దీని కారణంగా వారి రుణ-ఆదాయ నిష్పత్తి మరింత దిగజారిపోతుంది. అలాగే కొత్త రుణాలు పొందడం కష్టమవుతుంది.(నోట్: ఎస్బీఐ లోన్ వడ్డీరేట్లలో తేడా ఉండవచ్చు. మీ సిబిల్, మీరు తీసుకునే మొత్తాన్ని బట్టి వడ్డీ రేట్లు, ఈఎంఐలలో మార్పులు ఉండవచ్చని గమనించండి.)

# ఛేదనలో చతికిల

## 76 పరుగులతో దక్షిణాఫ్రికా గెలుపు -దక్షిణాఫ్రికా 187/7 భారత్ 111/10



డిఫెండింగ్ చాంపియన్ చతికిల పడింది. సూపర్8 పోరులో దక్షిణాఫ్రికాకు కనీస పోటీ ఇవ్వలేదు. 188 పరుగుల ఛేదనలో భారత బ్యాటర్లు సమిష్టిగా విఫలమయ్యారు. శివం దూబె (42, 37 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) మినహా అందరూ నిరాశపరిచారు. ఇషాన్ కిషన్ (0), తిలక్ వర్మ (1), అభిషేక్ శర్మ (15) పవర్‌ప్లేలోనే నిష్క్రమించగా.. మిడిల్ ఓవర్లలో సూర్యకుమార్ యాదవ్ (18), వాషింగ్టన్ సుందర్ (11), హార్దిక్ పాండ్య (8), రింకు సింగ్ (0)లను కట్టడి చేసిన దక్షిణాఫ్రికా 76 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది.

18.5 ఓవర్లలో భారత్ 111 పరుగులకే కుప్పకూలింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. డెవిడ్ మిల్లర్ (63, 35 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), డెవాల్డ్ బ్రెవిస్ (45, 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), ట్రిస్టన్ స్టబ్స్ (44 నాటౌట్, 24 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) మెరవటంతో 187 పరుగులు చేసింది. డెవిడ్ మిల్లర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 76 పరుగుల తేడాతో ఓడిన భారత్ నెట్‌రన్‌రేట్‌ను బుణాత్మకం చేసుకుంది. జింబాబ్వే, వెస్టిండీస్‌పై నెగ్గినా.. భారత్ నేరుగా సెమీఫైనల్‌కు చేరుకునే అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది!.

పేలవంగా పడిపోయారు

భారత్ లక్ష్యం 188 పరుగులు. గతంలో ఈ నల్లమట్టి పిచ్‌పై సఫారీలను చిత్తు చేశారు. కానీ ఎడమ చేతి బ్యాటర్లకు ఆఫ్ స్పిన్‌తో సవాల్ విసిరిన దక్షిణాఫ్రికా తొలి ఓవర్లోనే ఆతిథ్య జట్టుకు షాక్ ఇచ్చింది. ఎడెన్ మార్‌క్రామ్‌పై ఎదురుదాడి చేయబోయి ఇషాన్ కిషన్ (0), అనవసర షాట్‌తో తిలక్ వర్మ (1) వికెట్ కోల్పోయారు. చక్కని బౌండరీతో పరుగుల ఖాతా తెరిచిన అభిషేక్ శర్మ.. రబాడ ఓవర్లో ఓ సిక్సర్‌తో ఊపందుకున్నాడు. కానీ, నియంత్రణ లేకపోవటం, డాట్స్ బాల్స్ ఒత్తిడికి అభిషేక్ తలొగ్గాడు. యాన్సెన్ ఓవర్లో గాల్లోకి క్యాచ్ ఇవ్వగా.. బాచ్ అద్భుత రీతిలో అందుకున్నాడు. దీంతో 26/3తో భారత్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది.

ఓ ఎండ్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (18) నిలిచినా..దూకుడుగా ఆడేందుకు ఇబ్బంది పడ్డాడు. సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరగటంతో ఒత్తిడిలో అనవసర షాట్లు ఆడారు. హార్దిక్ పాండ్య (18), రింకు సింగ్ (0), అర్ష్‌దీప్ సింగ్ (1) నిరాశపరిచారు. మిడిల్ ఓవర్లలో (7-16) ఐదు వికెట్లు కోల్పోయిన భారత్ 70 పరుగులే చేసింది. ఇక్కడే మ్యాచ్‌పై దక్షిణాఫ్రికా పట్టు బిగించింది. డెత్ ఓవర్లలోపే భారత్ ఆశలు ఆవిరి కాగా.. ఓటమి అంతరం కుదించేందుకు శివం దూబె (42) పోరాడాడు. భారత్ 18.5 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. సఫారీ బౌలర్లలో కేశవ్ మహరాజ్ (3/24), మార్కో యాన్సెన్ (4/22), కార్బిన్ బాచ్ (2/12) రాణించారు.

ఎదురునిలిచిన మిల్లర్

టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కొత్త బంతితో అర్ష్‌దీప్ సింగ్, జశ్‌ప్రీత్ బుమ్రా ద్వయం సఫారీ టాప్ ఆర్డర్‌ను కకావికలం చేశారు. క్వింటన్ డికాక్ (6) వికెట్లను బుమ్రా గిరాటేయగా.. ఎడెన్ మార్‌క్రామ్ (4) అర్ష్‌దీప్ ట్రాప్‌లో పడ్డాడు. రియాన్ రికెల్టన్ (7) బుమ్రా స్లో బాల్‌కు బోల్తా పడ్డాడు. పవర్‌ప్లే తొలి 4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా 20 పరుగులే చేసింది. ఇక దక్షిణాఫ్రికా కోలుకోవటం అంత సులువు కాదనే అనిపించింది. ఈ సమయంలో డెవిడ్ మిల్లర్ (63), డెవాల్డ్ బ్రెవిస్ (45) మ్యాచ్‌ను మలుపుతిప్పే భాగస్వామ్యం నమోదు చేశారు. మిల్లర్ పవర్‌ప్లేలోనే ఎదురుదాడి మొదలెట్టాడు. బ్రెవిస్ సైతం మిల్లర్ జతగా రెచ్చిపోయాడు. 6 ఓవర్లలో 41/3తో నిలిచిన సఫారీలు.. ఆ తర్వాత గేర్ మార్చారు.

పవర్‌ప్లేలో వెనుకంజ వేసినా.. మిడిల్ ఓవర్లలో దక్షిణాఫ్రికా దంచికొట్టింది. 7-16 ఓవర్లలో ఏకంగా 111 పరుగులు పిండుకుంది. ఇందులో మిల్లర్, బ్రెవిస్ జోడీ నాల్గో వికెట్‌కు 51 బంతుల్లోనే 97 పరుగులు జోడించింది. ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లో మిల్లర్ అర్ధ సెంచరీ సాధించాడు. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్ సహా శివం దూబె, హార్దిక్ పాండ్యలపై మిల్లర్ విరుచుకుపడ్డాడు. దీంతో పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట పడలేదు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో మెరిసిన బ్రెవిస్.. అర్ధ సెంచరీ ముంగిట వికెట్ కోల్పోగా.. మిల్లర్‌ను వరుణ్ సాగనంపాడు. ఈ ఇద్దరి నిష్క్రమణతో డెత్ ఓవర్లలో సఫారీ దూకుడుకు కళ్లెం పడింది.

బుమ్రా ఆఖర్లో రెండు ఓవర్లతో సఫారీలను కట్టడి చేశాడు. ట్రిస్టన్ స్టబ్స్ (44 నాటౌట్, 24 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్ నమోదు చేశాడు. 18 బంతుల్లో 24 పరుగులతో నిలిచిన స్టబ్స్.. హార్దిక్ వేసిన ఆఖరు ఓవర్లో ఏకంగా 20 పరుగులు పిండుకున్నాడు. ఆఖరు 4 ఓవర్లలో సఫారీలు 35 పరుగులు చేయగా..అందులో 20 పరుగులు చివరి ఆరు బంతుల్లో వచ్చినవే. మిల్లర్, బ్రెవిస్, స్టబ్స్ మెరుపులతో దక్షిణాఫ్రికా 187 పరుగులు చేసింది. బారత బౌలర్లలో జశ్‌ప్రీత్ బుమ్రా (3/15), అర్ష్‌దీప్ సింగ్ (2/28) రాణించారు. వరుణ్ చక్రవర్తి, హార్దిక్ పాండ్య, శివం దూబె ధారాళంగా పరుగులు ఇచ్చారు.

# హనుమంతుడి జన్మస్థలంలో గ్రాండ్‌గా మొదలైన 'జై హనుమాన్' రిషబ్ శెట్టితో భారీ సీక్వెల్!



విజయనగర సామ్రాజ్య పుణ్యక్షేత్రం, హనుమంతుడి జన్మస్థలంగా భావించే హంపిలోని అంజనాద్రి బెట్ట సాక్షిగా 'జై హనుమాన్' చిత్రానికి ఆదివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఈ భారీ సీక్వెల్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గత ఏడాది కాలంగా రణవీర్ సింగ్ ప్రాజెక్ట్ వంటి ఇతర పరిణామాల వల్ల ఈ సినిమా ఆలస్యమైనప్పటికీ, నేటి పూజా కార్యక్రమాలతో పనులు అధికారికంగా ఊపందుకున్నాయి. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్రలో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి నటిస్తుండగా, రానా దగ్గుబాటి ఒక కీలక పాత్రలో మెరవనున్నారు. మొదటి భాగం హీరో తేజ సజ్జా కూడా ఈ సినిమాలో భాగం కావడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ 2026 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ప్రారంభం కానుంది. మొదటి భాగం కంటే విజువల్స్ పరంగా అద్భుతంగా ఉండేలా 'అంజనాద్రి 2.0' పేరుతో సరికొత్త ప్రపంచాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ సిద్ధం చేస్తున్నారు. భక్తి, యాక్షన్ కలగలిపి ఈ చిత్రాన్ని అద్భుత దృశ్యకావ్యంగా మలిచేందుకు చిత్ర యూనిట్ సన్నద్ధమవుతోంది.



# సోషల్ మీడియా ట్రోలింగ్.. సామ్ రియాక్షన్ ఇదే!



దర్శకుడు రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకున్నాక సమంత ముఖం వెలిగిపోతోంది. ఒకప్పుడు విచారంగా కనిపించే తన ముఖం ఇప్పుడు వెయ్యి ఓట్ల బల్బులా ప్రకాశిస్తోంది. ప్రస్తుతం సంతోషకర జీవితం గడుపుతున్న సామ్ మా ఇంటి బంగారం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పెళ్లి తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం! ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

**ఏదీ నన్ను కదిలించలేదు**

ఇదిలా ఉంటే తాజాగా తను సోషల్ మీడియాలో అభిమానులతో చిట్‌చాట్ చేసింది. ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చింది. సోషల్ మీడియాలో వచ్చే ప్రశంసలు, విమర్శలపై మీరు ఎలా స్పందిస్తారు? అని ఓ వ్యక్తి అడిగారు. అందుకు సమంత స్పందిస్తూ.. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నన్ను ఎఫెక్ట్ చేయవు. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను.

**దానర్థం అదే..**

అలా నా స్పేస్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకుంటాను. మిమ్మల్ని బ్లాక్ చేశానంటే నేను బాధపడ్డానని కాదు. మీలాంటివారికి నాదగ్గర చోటు లేదని అర్థం అని రిప్లై ఇచ్చింది. మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటని అడగ్గా.. కిందపడి మరీ నవ్వుతానంది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. ధ్యానం చేస్తానని బదులిచ్చింది.

**సినిమా**

మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. ఇందులో సమంత పెళ్లయిన అమ్మాయిగా కనిపించనుంది. అలాగే ఆపద వచ్చినప్పుడు కత్తి పట్టేందుకు కూడా వెనుకాడని శివంగిగానూ అలరించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహించింది.

# ఈ అవార్డ్ వారికే అంకితమిస్తున్నా: అల్లు అర్జున్

పుష్ప-2 మూవీకి ఉత్తమ నటుడిగా ఫిల్మ్ ఫేర్ అవార్డ్ రావడంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించారు. ఇంత అద్భుతమైన గౌరవం ఇచ్చినందుకు ఫిల్మ్‌ఫేర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ప్రేమించే దేశంలో అవార్డ్ స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలకు తానెప్పుడు విధేయుడినని ట్వీట్ చేశారు. ఈ అవార్డ్‌ను హద్దుల్లేని నా అభిమానుల ప్రేమకు అంకితం చేస్తున్నట్లు బన్నీ ప్రకటించారు. కాగా..కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో ఐకాన్‌స్టార్ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. 2024లో విడుదలైన పుష్ప-2 చిత్రానికి ఈ ఘనత సొంతం చేసుకున్నారు. ఈ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, బెస్ట్ మ్యూజిల్ ఆల్బమ్‌కు దేవీశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో రామకృష్ణ అండ్ మోనిక అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా 2024లో ఉత్తమ చిత్రంగా పుష్ప-2 నిలిచింది. ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీలో అత్యధికంగా ఐదు విభాగాల్లో ఫిల్మ్ ఫేర్ అవార్డులు కొల్లగొట్టింది.



# నిరాశపర్చిన రాజాసాబ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ప్రభాస్ మరో ఛాన్స్.. !

గ్లోబర్ స్టార్ యాక్టర్ ప్రభాస్ రీసెంట్‌గా రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. టాలీవుడ్ టాప్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోసారి ఇదే బ్యానర్‌లో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఫెయిల్యూర్ తర్వాత ప్రభాస్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌ను కలిసి మరో సినిమా చేస్తానని హామీనిచ్చాడట. బాక్సాఫీస్ ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్ తీసుకున్న ఈ నిర్ణయం మరోసారి తన గొప్ప మనసును చాటుతోంది. ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీయూనియన్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. మరి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో..? ప్రభాస్ స్టార్‌డమ్‌కు తగ్గకుండా ఎలివేట్ చేసేలా ఈ కొత్త ప్రాజెక్టు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎప్పుడెప్పుడు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ప్రభాస్ ఖాతాలో ప్రస్తుతం సలార్ 2తోపాటు ఫౌజీ, స్పిరిట్ సినిమాలున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613